ఉత్తములతో స్నేహం అత్తరు
దుకాణానికి వెళ్లడంలాంటిది,
అక్కడ మనం ఏంకొనకపోయినా
కొంత సువాసనని పీలుస్తాం
– రమణ మహర్షి

TS-11-0036701

# నేటి చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

నేటి చర్చ జాతీయ తెలుగు దిన పత్రిక

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 20 బుధవారం, జనవరి 21, 2026 , పేజీలు - 12 వెల : 2/-

## బిజెపి కొత్త సారథిగా
# నితిన్ నబిన్ సిన్హా

- పార్టీ కార్యాయలంలో అధ్యక్ష బాధ్యతలు స్వీకరణ
- హాజరైన ప్రధాని మోడీ, నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్, గడ్కరీ
- సామాన్య కార్యకర్తకు అత్యున్నత స్థానానికి ఎదగడం బిజెపిలోనే సాధ్యం
- వివిధ అంశాలపై నితిన్ భావోద్వేగ ప్రసంగం
- నా బాస్ నితిన్ నబిన్ అంటూ మోడీ చమత్కారం





**న్యూఢిల్లీ,జనవరి 20 :** భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నితిన్ నబీన్ సిన్హా మంగళవారం ఉదయం 11 గంటల సమ యంలో ఆయన జాతీయ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రధాని మో దీ సమక్షంలో కమల దళపతిగా నితిన్ ప్రమాణస్వీకారం చేశా రు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్,

మిగతా2లో...







## భారత్ ఫ్యూచర్ సిటీ
# అభివృద్ధికి తోడ్పాటు

- తెలంగాణతో కలిసి పనిచేస్తామన్న యూఏఈ
- రేవంత్‌తో మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీ భేటీ

**హైదరాబాద్,జనవరి 20 :** భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేసేందుకు తెలంగాణతో కలిసి పనిచేయడానికి యూఏఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి హెచ్.ఈ. అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీ తెలిపారు. ప్రపంచ ఆర్థిక వేదిక -2026 సదస్సులో భాగంగా దావోస్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో యూఏఈ మంత్రి మంగళవారం భేటీ అయ్యారు. 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందంతో కలిసి రాష్ట్రంలో చేపట్టే భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, ముఖ్యంగా భారత్ ఫ్యూచర్ సిటీపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ ను వివరించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ అభివృద్ధి అవకాశాలపై సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇది దేశంలోనే తొలి నెట్-జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీగా రూపుదిద్దుకోనుందని తెలిపారు. సుమారు

మిగతా2లో...





## మేడారం జాతరకు
# ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

- మహిళలకు ఉచిత ప్రయాణం యధాతథం
- 51 కేంద్రాల నుంచి 4వేల బస్సులు
- రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**హైదరాబాద్,జనవరి 20 :** మేడారం జాతరకు రాష్ట్రంలోని 51 కేంద్రాల నుంచి 4వేల బస్సులు నడిపేలా ఏర్పాట్లు చేశామని తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మేడారానికి వెళ్లే మహిళలకు సైతం ఉచిత ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశారు. రవాణా శాఖ నుంచి 10, 441 మంది సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలో ఆర్టీసీ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మేడారం జాతరకు

మిగతా2లో...

## సిట్టు..లట్టు..పొట్టుకు
# భయపడం

- సిట్ ఎన్నిసార్లు పిలిచినా వెళ్తాం
- ఫోన్ ట్యాపింగ్‌లో నిరాధార ఆరోపణలు
- సింగరేణి వ్యవహారంతో దృష్టి మరల్చే కుట్ర
- దాదాపు 7 గంటలపాటు ప్రశ్నించిన సిట్
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు




**హైదరాబాద్,జనవరి 20 :** కేసులు, అరెస్టులు మాకు కొత్త కాదని.. ఎన్ని కేసులు పెట్టినా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సిట్టు, లట్టు, పొట్టుకు మేం భయపడమని.. సిట్ ఎన్నిసార్లు విచారణకు పిలిచినా వెళ్తానని స్పష్టం చేశారు. మంగళవారం ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ అనంతరం తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నాపై నిరాధార ఆరోపణలు చేశారని.. విచారణ పేరుతో సమయం వృధా చేశారని అన్నారు. నోటీసులు వస్తే పారిపోమని.. ఎన్ని విచారణలు అయినా ఎదుర్కొంటామన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం సమైక్య రాష్ట్రంలో ఎన్నో కేసులు ఎదుర్కొన్నామని చెప్పారు. ప్రభుత్వాన్ని విమర్శిస్తే కేసులు పెడుతున్నారని.. కేసులు, అరెస్టులు మాకు కొత్తేమి కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకోణాలకు నిలయంగా మారిందని.. మంత్రుల మధ్య వాటాల పంచాయతీ నడుస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి బావమరిది సింగరేణిలో

మిగతా2లో...

## విశాఖపట్నం, కాకినాడ పోర్టుల్లో
# హైడ్రోజన్ టెర్మినల్

### - ఎవల్యూషన్ సినర్జిటిక్ సంస్థతో లోకేశ్ చర్చలు





**అమరావతి,జనవరి 20:** విశాఖపట్నం, కాకినాడ పోర్టుల్లో హైడ్రోజన్ టెర్మినల్ ట్రాక్టర్స్ పైలట్ వాహనాలను తయారు చేసి వినియోగించాలని కాంప్లెక్ట్ వెహికల్స్, మొబిలిటీ సిస్టమ్స్ అభివృద్ధిలో ప్రత్యేకత కలిగిన ఏఓ సంస్థను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. స్పెయిన్‌కు చెందిన ఎవల్యూషన్ సినర్జిటిక్ ఆటోమోటివ్ ఎస్ఎల్ సంస్థ ఎండీ జోస్ మెల్లాడోతో మంత్రి నారా లోకేశ్ దావోస్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఏపీ ప్రభుత్వం గ్రీన్ హైడ్రోజన్, జీరో-ఎమిషన్ వెహికల్స్ (జడ్ఈవీ) రంగాల్లో అంతర్జాతీయ స్థాయి భాగస్వాములను

మిగతా2లో...

# సింగరేణి అవినీతిలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లది సమాన వాటా...

- దానిని ఎటిఎంలా వాడుకున్న రెండు పార్టీలు
- నైనీ బ్లాక్ వివాదం మీడియాలో వచ్చిన తరవాతే రద్దు
- ఈ వ్యవహారంపై సిబిఐ విచారణ చేయించాలి
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు డిమాండ్



**న్యూఢిల్లీ,జనవరి 20 :** సింగరేణి అవినీతిలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లది సమాన పాత్ర ఉందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు విమర్శించారు. మంగళవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సింగరేణిలోని నైని బ్లాక్ వివాదంపై సీబీఐ లేదంటే ఏదైనా సంస్థతో దర్యాప్తు జరపాలన్నారు. ఇది ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య జరిగిన గొడవల వలనే బయటకు వచ్చింది. మీడియాలో వచ్చిన తర్వాతే నైని బ్లాక్ టెండర్లు రద్దు చేశారు. అంతకు ముందు టెండర్లు ఎందుకు రద్దు చేయలేదో భట్టి బయట పెట్టాలని ఆయన అన్నారు. ఈ మేరకు

మిగతా2లో...

## చలాన్ల వసూళ్ల కోసం
# వేధించవద్దు

### ట్రాఫిక్ పోలీసులకు హైకోర్టు ఆదేశం





## యూరియా యాప్ పై
# కేంద్రం ప్రశంసలు

- ఖరీఫ్ కల్లా అన్ని జిల్లాలలో యాప్ సేవలు అమలు
- సేంద్రియ, ఆర్గానిక్ వ్యవసాయాలు చేసేలా రైతులను ప్రోత్సహించాలి
- ఆర్గానిక్ పంటలకు సర్టిఫికేషన్ ఇచ్చేలా త్వరలో సర్టిఫికేషన్ యాప్
- అన్ని కమిటీలలో రైతుల ప్రాతినిధ్యం ఉండేలా చూడాలి
- అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల ఆదేశం



**హైదరాబాద్,జనవరి 20 :** రేష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూరియా యాప్ ను కేంద్ర ఫెర్టిలైజర్ శాఖ అభినందించిందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. వచ్చే ఖరీఫ్ కల్లా ఈ యాప్ ను రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి తేవాలని అన్నారు. మంగళవారం సచివాలయంలో వ్యవసాయ, మార్కెటింగ్, కో-ఆపరేషన్ మరియు హార్టికల్చర్ శాఖల పురోగతిపై వ్యవసాయశాఖ సెక్రటరి మరియు ఆయా శాఖల డైరెక్టర్లు, ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయం మరియు తెలంగాణ విజన్ 2047 కార్యాచరణ ప్రణాళికలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలు రైతులకు పూర్తిస్థాయిలో చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు.

మిగతా2లో...

# బిజెపి కొత్త సారథిగా నితిన్ నబిన్ సిన్హా

(మొదటి పేజీ తరువాయి)

నితిన్ గడ్కరీ తదితరులు హాజరయ్యారు. నితిన్ నబిన్ ఎన్నికైనట్లు పత్రాన్ని డాక్టర్ కె.లక్ష్మణ్ అందచేశారు. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి ఆయన పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. భారత్ మాతాకీ జై అంటూ తన ప్రసంగాన్ని మొదలుపెట్టిన ఆయన.. 'ముందుగా మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఒక సాధారణ కార్యకర్తనైన నన్ను పార్టీలోనే అత్యంత ఉన్నతమైన పదవికి చేరేలా చేశారు. నేను మీకు తలవంచి నమస్కరిస్తున్నాను' అని అన్నారు.జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హా.. ప్రధాని మోదీపై ప్రశంసల జల్లులు కురిపించారు. ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని మోదీ నిరంతరంగా దేశం కోసం పాటుపడుతున్న తీరును సాధారణ కార్యకర్తలమైన తాము గమనిస్తూనే ఉన్నామ న్నారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'అది నేను నేషనల్ జనరల్ సెక్రటరీగా ఉన్న సమయం. అప్పుడు మీరు(ప్రధాని మోదీ) సభావన మిషన్ ప్రోగ్రామ్ సందర్భంగా ప్రతీ ఒక్కరి కష్టాలను అడిగి తెలుసుకోవటం చూశాను. ఆ ప్రోగ్రామ్ తర్వాత మేము మీ గ్రీన్ రూములో మిమ్మల్ని కలిశాము. గుజరాత్ నుంచి చాలా మంది ఆ ప్రోగ్రామ్‌కు ఎందుకు వస్తున్నారో భావోద్వేగపూరితంగా మీరు మాకు వివరించారు. ప్రజల ఎమోషన్స్‌తో కనెక్ట్ అయ్యే వారే గొప్ప నాయకులు అవుతారని నాకు అప్పుడు అర్థమయింది' అని చెప్పారు. సందర్భంగా నితిన్ నబీన్ ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిం చారు. తమిళనాడు ప్రభుత్వం తిరుప్పరన్కుంద్రం కొండపై కార్తీగై దీపం పండుగ జరగకుండా ఆపడాన్ని ఆయన తప్పుబట్టారు. సోమనాథ్, రామ సేతు, ఇతర చిహ్నాల గురించి మాట్లాడితే ప్రతిపక్ష పార్టీలు అసహనానికి గురవుతాయని అన్నారు. రామసేతు లేదు అనే వారికి, కార్తీగై దీపం పండుగను అడ్డుకునే వారికి భారత రాజకీయాల్లో చోటులేదని పేర్కొన్నారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నితిన్ నబీన్‌ను ప్రశంసించారు. ఇప్పుడు నబీన్ తనకు బాస్ అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. నబీన్ తనకు బాస్ అని, తాను సాధారణ పార్టీ కార్యకర్త అని వ్యాఖ్యానించారు. 'భాజపాలో సాధారణ కార్యకర్త కూడా జాతీయ అధ్యక్షుడు కాగలరు. భాజపాలో నిర్ణయాలు, ఎంపిక అన్నీ.. ప్రజాస్వామ్యయుతంగానే ఉంటాయి. దేశసేవ, ప్రజాసేవ లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పనిచేస్తున్నారు. గతంలో ఆడ్వాణీ, వెంకయ్యనాయుడు నేతృత్వంలో ఘన విజయాలు సాధించాం. అందరి కృషితోనే మూడుసార్లు అధికారంలోకి వచ్చేలా పార్టీ ఎదిగింది. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉంది. భాజపా కార్యకర్తను అనిపించుకోవడమే నాకు గర్వకారణం. భాజపాలో ప్రత్యేకంగా పదవులు, బాధ్యతలు ఇవ్వాల్సిన అవసరం లేదు. ప్రతిఒక్క కార్యకర్త స్వయంగా బాధ్యతలు తీసుకోవాలి. బాధ్యతలు ఒకరి నుంచి ఒకరికి మారతాయి.. లక్ష్యం మారదు. నాయకత్వం మారినా.. మన గమ్యం మారదు. భాజపా చేతిలోనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని మోదీ అన్నారు. 45 ఏళ్ల నితిన్ నబీన్ కమల దళపతిగా నిన్న ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. పార్టీ చరిత్రలోనే చిన్న వయసులో జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఘనతను ఆయన సాధించారు. ఉమ్మడి బిహార్ నుంచి పార్టీ అధ్యక్ష స్థాయికి చేరిన తొలినేతగా నబీన్ నిలిచారు. ప్రమాణ కార్యక్రమానికి పలు రాష్ట్రాల నేతలు, ఎంపిలు, కేంద్రమంత్రులు హాజరయ్యారు.

# సింగరేణి అవినీతిలో కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌లది సమాన వాటా...

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలపై రామచంద్రరావు తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. నైని బ్లాక్ వ్యవహారంలో పారదర్శకత లేదు. సింగరేణి అవినీతిలో బీఆర్‌ఎస్ పాత్ర ఉంది. రాష్ట్రమంతా నైని కోల్ బ్లాక్ గురించి మాట్లాడుతున్నారు. సింగరేణిలో ఎప్పుడూ కూడా రాష్ట్ర ప్రభుత్వం వాటా అధికంగా ఉంటుంది. ప్రస్తుతం సింగరేణి లాభాల్లో ఉంది. నైని కోల్ బ్లాక్ అంశంతో సీఎం, డిప్యూటీ సీఎం మధ్య వివాదాలు బయటపడ్డాయి. మంత్రులు బంధువులకు కోల్ బ్లాక్ కేటాయించే ప్రయత్నం చేశారు. కిషన్ రెడ్డికి లేఖ రాసే నైతిక హక్కు బీఆర్‌ఎస్‌కి లేదు. బీఆర్‌ఎస్ సుద్ద పూసేమీ కాదు. నైని బ్లాక్‌లో ఎవరికి ఎంత ముట్టిందో చెప్పాలి. సింగరేణిలో కమిషన్ కింద కోట్లు సంపాదిస్తున్నారని రామచంద్రరావు తెలిపారు. కాంగ్రెస్ మంత్రుల మధ్య తగాదాలు అవుతున్నాయి. వారి వారి బంధువులకు కాంట్రాక్టులకు ఇవ్వడానికి పోటీ పడుతున్నారు. మరోవైపు బీఆర్‌ఎస్‌లో ఆస్తుల పంచాయతీ నడుస్తోంది. హరీష్ రావుకు ఒకటే చెప్తున్నా.. సుద్దపూస మాటలు మాట్లాడొద్దు. రాష్ట్రాన్ని మొదట భ్రష్టు పట్టించింది బీఆర్‌ఎస్.. దాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోంది. సింగరేణి ఉద్యోగులకు, ప్రజలకు బీఆర్‌ఎస్, కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి. స్టేట్ గవర్నమెంట్‌లో సిట్, ఇతర దర్యాప్తు సంస్థలు కూడా ఉన్నాయి. వాటితో కూడా విచారణ జరిపించాలి. బీఆర్‌ఎస్ ప్రభుత్వ పదేళ్ల అవినీతి, ప్రస్తుత రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై కూడా అవినీతి విచారణ జరగాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం మొత్తం రూ .లక్ష 30 వేల కోట్లు ఖర్చు చేశారు . కాళేశ్వరం గా మారిందని మేము కూడా చెప్పాం. ఫోన్ ట్యాపింగ్ కేసు రెండేళ్లుగా విచారణ జరుగుతోంది. ఈ కేసులో చాలా మంది అధికారులను అరెస్ట్ చేసినా.. రాజకీయ నాయకులను మాత్రం అరెస్ట్ చేయలేదు. ఇంకా ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ మాత్రమే చేస్తున్నారు. హరీష్ రావును సిట్ ఎందుకు పిలవలేదు. వారి ప్రభుత్వంలోనే ఫోన్ ట్యాపింగ్ చేశారు. మునుగోడు ఎన్నికల సమయంలో బీజేపీని ఓడించేందుకే ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారని, దీని వెనుక ఉన్న అసలైన సూత్రధారులను బయటకు తీసుకురావాలన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో జరిగిన అవినీతిపై కేంద్ర సంస్థలు ఎందుకు వేగంగా స్పందించడం లేదన్న ప్రశ్నకు ఆయన సాంకేతిక కారణాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలకు సహకరించకపోవడం వల్లే విచారణలో జాప్యం జరుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్లుగా, పశ్చిమ బెంగాల్ తర్వాత తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయ మని రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 'డబుల్ ఇంజన్ సర్కార్' ఉంటేనే అభివృద్ధి సాధ్యమని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ప్రజలను కోరారు. పార్టీలో ఎటువంటి విబేధాలు లేవని, 'టీమ్ బీజేపీ తెలంగాణ'గా తామం తా ఐక్యంగా ఉన్నామని ఆయన పునరుద్ఘాటించారు.

# సిట్టు..లట్టు..పొట్టుకు భయపడం

(మొదటి పేజీ తరువాయి)

వేల కోట్ల రూపాయల కుంభకోణానికి తెరతీశాడని.. ఈ స్కామ్‌ను బట్టబయలు చేసినందుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు ఇచ్చి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బొగ్గు స్కాంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తనను అక్రమ కేసుల్లో ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారు.. ధైర్యం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని సవాల్ విసిరారు. దమ్ముంటే నన్ను విచారణ చేసినప్పుడు తీసిన వీడియో బైట పెట్టాలని.. అంతే కానీ చిల్లర లీకులు ఇవ్వొద్దని అన్నారు. ఇది లీకుల ప్రభుత్వం, స్కాముల ప్రభుత్వమని విమర్శలు గుప్పించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు ముందే ఉన్నాయన్నారు. ఇదిలావుంటే ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే మంత్రి హరీష్ రావు విచారణ ముగిసింది. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో దాదాపు 7 గంటల పాటు సిట్ అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. హరీష్ రావు స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. విచారణ ముగిసిన తర్వాత జూబ్లీహిల్స్ పీఎస్ నుంచి నేరుగా ఆయన తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరు కావాలని సోమవారం హరీష్ రావుకు సిట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. సిట్ నోటీసుల మేరకు మంగళవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లోని సిట్ కార్యాలయంలో ఆయన విచారణకు హాజరయ్యారు. సిట్ చీఫ్ సజ్జనార్ నేతృత్వంలో దాదాపు ఏడు గంటల పాటు అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మీ పాత్ర ఏంటి..? ఎవరెవరి ఫోన్లు ట్యాప్ చేయించారని సిట్ ఆయనను ప్రశ్నించినట్లు సమాచారం. సిద్దిపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలోనే హరీశ్ రావును సిట్ విచారిస్తున్నట్టు తెలిసింది. చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా హరీశ్ రావు అనుచరులను పంజాగుట్ట పోలీసులు గతంలోనే అరెస్ట్ చేశారు. సిట్ కూడా వారి స్టేట్‌మెంట్లు రికార్డ్ చేసినట్టు తెలిసింది. ఐ న్యూస్ మాజీ ఎండీ శ్రవణ్ రావుతో కలిసి హరీశ్ రావు ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినట్టు సిట్ ఆధారాలు సేకరించింది. ఈ క్రమంలోనే హరీశ్ రావుకు నోటీసులు జారీ చేసింది. కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడైన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సహా నిందితులైన మాజీ పోలీస్ అధికారుల వాంగ్మూలాలు, టెలికం సర్వీస్ ప్రొవైడర్ల నుంచి అందిన 618 నంబర్లకు చెందిన ఫోన్ ట్యాపింగ్ లిస్ట్ ఆధారంగా సిట్ దర్యాప్తు చేస్తున్నది. ఈ కేసులో బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, జైపాల్ యాదవ్‌ను ఇప్పటికే విచారించింది. వాళ్ల నియోజకవర్గాల్లో ప్రత్యర్థులు సహా వ్యాపారవేత్తల ఫోన్ ట్యాపింగ్ వివరాలు సేకరించింది.

# ఫోన్ ట్యాపింగ్ దోషులకు శిక్ష తప్పదు

- చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికే డ్రామాలు
- కెటిఆర్, హరీష్ రావుల తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్

**కామారెడ్డి,జనవరి 20:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎంతటి వారున్నా శిక్ష తప్పదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఎవరున్నా విచారణ జరుగుతుందని అన్నారు. ఈ కేసుపై ఆయన స్పందించారు. సిట్ విచారణపై హరీశ్ రావు, కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ మండిపడ్డారు. చేసిన తప్పు కప్పిపుచ్చుకునేందుకు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలోనే ఫోన్ ట్యాపింగ్ కేసు అతిపెద్ద నేరమని వ్యాఖ్యానించారు. టెలిగ్రాఫ్ చట్టానికి తూట్లు పొడుస్తూ తమ ఫోన్లను ట్యాప్ చేశారని ఆరోపించారు. తన ఫోన్, షబ్బీర్ అలీ సహా చాలామంది ఫోన్లు ట్యాప్ చేశారని పేర్కొన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో మహేష్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేతలపై రాజకీయ వేధింపులకు పాల్పడే ఉద్దేశం సీఎం రేవంత్ రెడ్డికి లేదని ఆయన స్పష్టం చేశారు. ఇంకోసారి ఇలాంటివి జరగకుండా చట్టం తన పని తాను చేసుకుపోతుందని తెలిపారు. అలాగే బీజేపీపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. రాముడి, హిందు దేవుళ్ల పేరుతో బీజేపీ రాజకీయం చేస్తోందని.. ఎక్కడ ఎన్నికలు వచ్చిన అక్కడ హిందు, ముస్లింలకు బీజేపీ గొడవలు పెడుతుందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేవలం ఓట్ల కోసమే బీజేపీ నాయకులు జైశ్రీరాం అంటున్నారని విమర్శించారు. నిరుపేద ప్రజలకు ఉపాధిని కల్పించాలనే సదుద్దేశంతో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించడం కరెక్ట్ కాదన్నారు. గాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ జనవరి 26 తరువాత ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేంద్రంలోని మోదీ సర్కార్ పని చేస్తోందని నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ గొప్ప పార్టీ అని.. అలాంటి పార్టీలో ఉండటం అదృష్టమని అన్నారు. కార్యకర్తల కృషి వల్లే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో నిర్భందలు ఎదుర్కొని కాంగ్రెస్ కోసం కార్యకర్తలు కృషి చేశారని కొనియాడారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్నామని చెప్పారు. ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని.. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇక, ప్రతి గ్రామంలో సర్పంచు లు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ పాలనలో సర్పంచులదే మూడో స్థానమన్నారు.



# చలాన్ల వసూళ్ల కోసం వేధించవద్దు

- ట్రాఫిక్ పోలీసులకు హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్,జనవరి 20 :**వాహన చలాన్లపై వాహనదారులను వేధింపులకు గురి చేయవద్దని ట్రాఫిక్ పోలీసులకు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్ చలాన్ల కోసం వాహనదారులను బలవంతం చేయవద్దని తేల్చి చెప్పింది. వాహనాల తాళాలు లాక్కోవడం, సీజ్ చేయడం సరికాదంది. స్వచ్ఛందంగా చెల్లిస్తేనే చలాన్లు వసూలు చేయాలని, లేకపోతే నోటీసులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. కాగా.. గత సంవత్సరం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి రూ.239.37 కోట్ల చలాన్లు విధించారు. ఇందులో వాహనాలను ఆపి ట్రాఫిక్ పోలీసులు విధించిన చలాన్లు 10,27,335 ఉండగా, ఈ-చలాన్లు 25,93,152 ఉన్నాయి. ఈ రెండు రకాల చలాన్ల మొత్తం విలువ రూ. 239.37 కోట్లు అని వార్షిక నివేదిక ద్వారా వెల్లడైంది. కొద్దిరోజుల క్రితం యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా అరైవ్-అలైవ్ పేరుతో ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులకు పోలీసులు చలానాలు వేయగానే.. వారి బ్యాంకు ఖాతా నుంచి ఆ మొత్తం ఆటోమెటిక్‌గా చెల్లింపు జరిగిపోయేలా సరికొత్త వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరముందని చెప్పారు.

# భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి తోడ్పాటు

(మొదటి పేజీ తరువాయి)

30 వేల ఎకరాల్లో విస్తరించే ఈ నగరంలో ఏఐ, విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, నివాస, వినోద రంగాలకు ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఈ ప్రాజెక్ట్ లో ఇప్పటికే మారుబేని, సెమ్ కార్ప్ వంటి అంతర్జాతీయ సంస్థలు భాగస్వాములుగా ఉన్నాయని, ఇటీవలే రిలయన్స్ గ్రూప్ వంతారాతో ఫ్యూచర్ సిటీలో కొత్త జూ ఏర్పాటు కోసం అవగాహన ఒప్పందం కుదిరిందని సీఎం వెల్లడించారు. తెలంగాణతో వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పాటుకు తమ ప్రభుత్వం ఆసక్తిగా ఉందని అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీ తెలిపారు. ప్రాజెక్ట్ వేగవంతమయ్యేందుకు రెండు ప్రభుత్వాల అధికారులతో సంయుక్త టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. యూఏఈ ఫుడ్ క్లస్టర్‌తో తెలంగాణ కలిసి పనిచేసి గ్రామీణ, వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ తరఫున ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

(మొదటి పేజీ తరువాయి)

ఆర్టీసీ సన్నద్ధతపై అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ వికాస్‌రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఆర్టీసీ ఈడీలు, ఆర్‌ఎంలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. మేడారం విధుల్లో 7వేల మంది డ్రైవర్లు – 18 మంది కండక్టర్లు, 800 మంది సెక్యూరిటీ సిబ్బంది పనిచేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. 28వ తేదీ నుంచి 1వ తేదీ వరకు స్పెషల్ బస్సులు నడుపుతామని చెప్పుకొచ్చారు. మేడారం వెళ్లేటప్పుడు బస్సులు నిండుతాయని... వచ్చేటప్పుడు ఖాళీగా బస్సులు వస్తాయని తెలిపారు. వన్ వేలో బస్సులు ఖాళీగా వెళ్తాయి కాబట్టి... రెగ్యులర్ ఛార్జీల కంటే 50శాతం అదనపు ఛార్జీలు వసూలు చేస్తారని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో 20 లక్షల మంది ప్రయాణిస్తారని అంచనా వేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మేడారంలో 50ఎకరాల్లో వెయ్యి బస్సులు నిలిపేలా తాత్కాలిక బస్ షెల్టర్స్‌ను ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. నిమిషానికి నాలుగు బస్సులు వెళ్లేలా ఏర్పాట్లు చేశామని వివరించారు. బస్ షెల్టర్ల వద్ద 9 కిలోమీటర్ల మేర 50 క్యూ లైన్స్ ఏర్పాటు చేశామని అన్నారు. బస్టాండ్స్‌లో క్లోజ్డ్ సర్క్యూట్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని.. వీటిని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# యూరియా యాప్ పై కేంద్రం ప్రశంసలు

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్గానిక్ పంటలు పండిస్తున్నప్పటికి, మార్కెట్లో నకిలీ ఆర్గానిక్ లేబుల్లతో నకిలీ ఉత్పత్తులు చలామణీ అవుతున్నందున నిజమైన ఆర్గానిక్ పంటలు పండించే రైతులకు నష్టం చేకూరుతుందని మంత్రిగారు అన్నారు. ఇందుకోసం వ్యవసాయశాఖ ఆర్గానిక్ ఉత్పత్తులకు సర్టిఫికేషన్ ఇచ్చే విధంగా ఒక యాప్ తీసుకురానుందని అన్నారు. ఈ యాప్ ద్వారా కొనుగోలుదారు తాను కొనబోయే ఉత్పత్తి ఎక్కడ, ఏ రైతు, ఎలా పండించాడో తెలుసుకుం టాడని అన్నారు. అదేవిధంగా అగ్రివర్సిటీలలోని ఖాళీ ప్రదేశాలలో ఆర్గానికి పంటలు పండించి, అక్కడే స్టాల్స్ పెట్టి అమ్మినట్లైతే రైతులు ఆర్గానిక్ పంటలవైపు వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉంటా యని అన్నారు. ప్రభుత్వం పునరుద్ధరించిన వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా ఇప్పటికే 50 కోట్లు ఖర్చు చేశామని, ఇంకా 50 కోట్లు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు రైతులకు కావాల్సిన యంత్రాలు మార్కెట్ ధరలకే లభించేలా, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ నేరుగా రైతులకు చేరేలా నిబంధనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పైసను పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు వేసుకోవాలని, కేంద్రం నుంచి వచ్చే ఒక్క పైసా కూడా వృథాగా తిరిగి వెళ్లకూడదని అధికారులకు సూచించారు. చ్చే ఖరీఫ్ నాటికి పెద్దమొత్తంలో యూరి యా బఫర్ స్టాక్ లను నిల్వలో ఉంచుకోవాలని, భవిష్యత్తులో యూరియా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, రైల్వే రేక్ పాయింట్లను కూడా ఎరువుల పంపిణీకి తగ్గట్లుగా ఉండేలా, మరికొన్ని రైల్వేరేక్ పాయింట్లను అదనంగా ఏర్పాటు చేసేవిధంగా రైల్వే అధికారులను కోరాలని సూచించారు.

# బైంసాలో ఘోర రోడ్డు ప్రమాదం

- కారును ఢీకొన్న కంటెయినర్
- ప్రమాదంలో నలుగురు దుర్మరణం

**నిర్మల్,జనవరి 20:** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భైంసా బస్ డిపో సమీపంలో కారు- కంటైనర్ లారీ ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. మృతులు నిర్మల్ జిల్లా కుబేర్ మండలం కుప్టి గ్రామానికి చెందిన వారిగా తెలుస్తోంది. మృతుల్ని బాబన్న, భోజరాం పటేల్, రాజన్న, వికాస్‌గా గుర్తించారు. ఈ నలుగురు హైదరాబాద్ నుంచి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. కారు అదుపుతప్పి కంటైనర్‌ను ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్టు ప్రాథమిక సమాచారం. రోడ్డుపై రాకపోకలకు ఆటంకం కలిగింది. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.


# విశాఖపట్నం, కాకినాడ పోర్టుల్లో హైడ్రోజన్ టెర్మినల్

(మొదటి పేజీ తరువాయి)

బలోపేతం చేసేందుకు ఆసక్తిగా ఉంది. రాష్ట్రంలోని పారిశ్రామిక పార్కులు, పోర్టులు, ఇంజినీరింగ్ శాండ్ బాక్స్‌లను అందిస్తూ ఏపీ గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలను సాకారం చేయబోతోంది. ఏపీ పారిశ్రామిక పార్కుల్లో ఎలక్ట్రిక్/హైడ్రోజన్ ఆఫ్ రోడ్ వాహనాల కోసం కో-పైలట్‌ను అభివృద్ధి చేసి, రీడిజైన్, ఆప్టిమైజేషన్‌కు నేతృత్వం వహించండి. ఇందుకు అవసరమైన టెస్ట్ బెడ్‌లు, అనుమతులను ఏపీ ప్రభుత్వం అందిస్తుంది. ఏపీ ప్రారంభ దశ ఆవిష్కరణలను ప్రోత్సహించాలని భావిస్తోంది. ప్రొటో టైప్ అభివృద్ధికి, ఇంజినీర్ల శిక్షణకు ఏపీ ప్రభుత్వం సహకరిస్తుంది. ఇండస్ట్రియల్ లేదా అడమిక్ క్యాంపస్‌లో చిన్న ఇంజినీరింగ్ శాండ్ బాక్స్‌లను అందిస్తుందని తెలిపారు.

# కరీంనగర్ లో ఆవిష్కర్తలకు అండగా 'ఇన్నోవేషన్ పంచాయత్' కార్యక్రమం

**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** జనవరి 20, 2026 తెలంగాణ రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలు, అంకురాలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్న తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ విజయవంతమైన 'ఇన్నోవేషన్ పంచాయత్' కార్యక్రమం ఇప్పుడు కరీంనగర్ ప్రాంతానికి విస్తరిస్తోంది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు మరియు వ్యవస్థాపకులను ఉద్దేశించిన ఈ కార్యక్రమం కరీంనగర్ నగరంలోని ఐటీ టవర్ లో జనవరి 23, 2026 జరగనుంది. మంచిర్యాల, భూపాలపల్లి, సిద్దిపేట మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లాల ఆవిష్కర్తలను, వ్యవస్థాపకులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. 'ఇన్నోవేషన్ పంచాయత్' కార్యక్రమం ఆవిష్కర్తలకు, వారికి అవసరమైన తోడ్పాటుకు మధ్య ఉన్న భౌగోళిక దూరాన్ని తగ్గించడానికి రూపొందించిన ఒక ప్రత్యేకమైన వేదిక. తమ ఆలోచన, ఆవిష్కరణ లేదా పారిశ్రామిక ప్రయాణం గురించి సందేహాలున్న ఏ వ్యక్తికైనా, రాష్ట్రంలోని వ్యవస్థాపక నిపుణుల నుండి వ్యక్తిగత, మార్గదర్శకత్వం, సలహాలు పొందేందుకు ఇది ఒక గొప్ప అవకాశం. రాష్ట్ర రాజధాని వెలుపల ఉన్న వ్యవస్థాపకులు, ఆవిష్కర్తలకు వనరులు సమానంగా అందుబాటులో ఉండేలా, తక్షణ, స్పష్టమైన సహాయాన్ని అందించడానికి ఈ కార్యక్రమాన్ని తీర్చిదిద్దారు. జనవరి 23న జరిగే ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు, నిపుణులతో నేరుగా




చర్చించవచ్చు. వ్యాపారం లేదా సాంకేతిక సవాళ్లను అక్కడికక్కడే పరిష్కరించడానికి మార్గదర్శకత్వం, ఆలోచన ధ్రువీకరణ నమూనా అభివృద్ధి వ్యాపారాన్ని విస్తరించే ప్రక్రియపై సలహాలు, మరియు ప్రభుత్వ కార్యక్రమాలు, ఇంక్యుబేషన్ సహాయాన్ని నేరుగా పొందడానికి కనెక్షన్‌లను సులభతరం చేసే అవకాశం ఉంటుంది. అంకురాలకు మద్దతుగా, సమ్మిళిత వాతావరణాన్ని నిర్మించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను ఈ కార్యక్రమం బలపరస్తుంది. ఈ ఐదు జిల్లాల నుండి వచ్చిన ఆవిష్కర్తలు, ఔత్సాహిక వ్యవస్థాపకులు ఈ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొనాలని కోరుతున్నాము. కార్యక్రమంలో పాల్గొనే ఆసక్తి ఉన్న వారు, కిందనున్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి దరఖాస్తు చేసుకోవచ్చు.తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ గురించితెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ప్రభుత్వంలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ విభాగం ద్వారా స్థాపించబడిన ఒక ప్రత్యామ్నాయ వేదిక లాంటిది. స్టేట్ ఇన్నోవేషన్ పాలసీ కింద 2017లో రూపొందించబడిన

తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ రాష్ట్రంలో ఆవిష్కరణలను ప్రోత్సహించి, వాటిని పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలలో కీలక పాత్రధారులుగా ఆవిష్కర్తలు, స్టార్టప్‌లు, వ్యవస్థాపకులు మరియు ఆవిష్కరణ ఉత్ప్రేరకాలుగా ప్రాధాన్యతనిచ్చే సమగ్ర విధానంతో విభిన్నమైన ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థకు మద్దతునిస్తుంది.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ





**చర్చ:-కరీంనగర్ బ్యూరో :**కరీంనగర్ నగరాన్ని అభివృద్ధి చేయటలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయనీ అన్నారు మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్. మంగళవారం రోజున నగరంలోని 51 వ డివిజన్లో 15 లక్షల రూపాయల సాధారణ నిధులతో రామాలయం నుండి వావిలాలపల్లి చౌరస్తా వెళ్ళు రోడ్డు నిర్మాణానికి వారు భూమి పూజ చేశారు. రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కు డివిజన్ మాజీ కార్పొరేటర్ మేచినేని అశోక్ రావుతో పాటు డివిజన్ వాసులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్చాన్ని అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో సీఎం అస్యూరెన్స్ నిధులతో కరీంనగర్ నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామని.. వారు ప్రత్యేకంగా కరీంనగర్ కు ఇచ్చిన స్మార్ట్ సిటీ ద్వారా మరింతగా అభివృద్ధి చేశామని.. అప్పుడు చేసిన అభివృద్ధి తప్ప ప్రస్తుత ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండేళ్లుగా ఒక్క పైసా కూడా కరీంనగర్ నగరానికి తీసుకు రాలేదని విమర్శించారు. మా ప్రభుత్వ హయాంలో విడుదల చేసిన సీఎం అస్యూరెన్స్ నిధులతో అభివృద్ధి చేయాల్సిందిగా సూచించారు. గతంలో ఈ రోడ్డును కొంతమంది అడ్డుకున్నారని తద్వారా రోడ్డు నిర్మాణం జరగలేదన్నారు. కానీ ప్రత్యేక చొరవ తీసుకొని జిల్లా కలెక్టర్ ను కలిసి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించుకొని ఈ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. వారం రోజుల్లో నిర్మాణం పూర్తయి ప్రజలకు అందుబాటులోకి రానున్నదని.. ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గత పదేళ్ల కాలంలో బిఆరఎస్ ప్రభుత్వ హయాంలో కరీంనగర్ నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామని రానున్న రోజుల్లో కూడా అభివృద్ధి చేసేది బిఆరఎస్ పార్టీ ప్రభుత్వమేనన్నారు. రాబోవు నగరపాలక సంస్థ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు .. స్థానిక డివిజన్ మాజీ కార్పొరేటర్ మేచినేని అశోక్ రావు, మాజీ కార్పొరేటర్ వంగపల్లి రాజేందర్ రావు, మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, డివిజన్ నాయకులు మల్లారెడ్డి, శేఖర్, చందు, బండారు ఆంజనేయులు, మధుకర్ పటేల్ , దేవేందర్ , ఆనందరావు , అంజన్ రావు, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, మిడిదొడ్డి నవీన్ , కిరణ్ , పవన్ , ములుకుంట్ల రాజు పలువురు బిఆరఎస్ పార్టీ నాయకులు డివిజన్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు




**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** మున్సిపల్ ఎన్నికలు ఎన్నికలు సమీపిస్తుండటంతో పలువురు నేతలు తమకు నచ్చిన పార్టీలలో చేరుతున్నారు. అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వంనిలువిదీరడంతో కాంగ్రెస్ లోకి నాయకులు క్యూ కడుతున్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ చైర్మన్ మడుపు మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విజయనగర్ కాలనీకి చెందిన అబ్దుల్ హమీద్ నేడు తన 100 మంది అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ అబ్దుల్ హమీద్ తో పాటు వారి అనుచరులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.కాగా..అబ్దుల్ హమీద్ గత ఏడు సంవత్సరాలుగా విజయనగర్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ సంయుక్త కార్యదర్శిగా పనిచేయడంతో పాటు కాలనీ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై వివరించడంతో పాటు యువతను ఉపాధి వైపు నడిపించడం, యువకులలో క్రీడా స్ఫూర్తి నింపడం వంటి కార్యక్రమాలతో ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్నారు. అబ్దుల్ హమీద్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పట్ల ఆకర్షితుడైన కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. అనంతరం అబ్దుల్ హమీద్ 34వ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తూ అంజన్ కుమార్ గారికి దరఖాస్తు సమర్పించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో అహ్మద్ మహమ్మద్, షేక్ మహమూద్, హఫీజ్, ముజ్జు, ఇర్షద్, యాకూబ్ ఖాజిం, సుమీర్ ముజాహిద్, రవూఫ్ తాజ్ అన్సర్ ఒజామా, అంర్ణ, సంతోష్, వెంకటేష్, రాజు, రాజయ్య తదితరులు ఉన్నారు.

# అభ్యర్థులు లేకనే తమ నేతలను చేర్చుకున్నారు

- కాంగ్రెస్ బిజెపిలపై నగర బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఫైర్
- కరీంనగర్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ బిజెపిలో చేసింది ఏమీ లేదు
- మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ బిజెపి పార్టీలకు అభ్యర్థులు కరువయ్యారు
- అభ్యర్థులు లేక ఆయా పార్టీల నాయకులు కండువాలు పట్టుకొని డివిజన్లలో తిరుగుతున్నారు
- బిఆర్ఎస్ తోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యం
- అభివృద్ధే బిఆర్ఎస్ పార్టీ నినాదం
- కరీంనగర్ ప్రజలు చైతన్యవంతులు...బిఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించాలి




**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-**బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే కరీంనగర్ నగరం సుందర నగరంగా అభివృద్ధి చెందిందని బిఆర్ఎస్ పార్టీ నగరాధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు. గత రెండు సంవత్సరాల నుండి ఒక్క రూపాయి తీసుకురాని కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ ఎన్నికలు రాగానే అభివృద్ధి పేరిట కొబ్బరి కాయలు కొడుతున్నారని మండిపడ్డారు. అభ్యర్థులు లేకనే తమ నేతలను చేర్చుకుంటున్నారని ప్రతిపక్షాలపై ఫైర్ అయ్యారు. కండువా మార్చగానే మాజీ మేయర్ సునీల్ రావు బీజేపీ అభివృద్ధి చేసిందని మాట మార్చారని, కేంద్రమంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ గెలుపు కోసం కృషి చేసిన బిఆర్ఎస్ బిజెపి కార్యకర్తలకు కాకుండా బిఆర్ఎస్ నుంచి అభ్యర్థులను తీసుకొని టికెట్స్ ఇస్తున్నారని ఆరోపించారు. బీజేపీలో గెలిచే అభ్యర్థులు లేక వలసలను ప్రోత్సహిస్తున్నారని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ హయంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదంటున్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఇంటి ముందు రోడ్ ఎవరు వేశారో కనపడటం లేదా అంటూ ఘాటు వాఖ్యలు చేశారు. బీజేపీలో చేరిన మాజీ మేయర్ ను సొంత పార్టీ నేతలే వ్యతిరేకిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ గెలిస్తేనే కరీంనగర్ నగరం అభివృద్ధి చెందుతుందని, ఐ తమ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి నగర ప్రజలకు తెలుసని అన్నారు. డంప్ యార్డుకు వంద కోట్లు తెచ్చి, తరలించిన తరవాతే బీజేపీ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని, అంతవరకు ఎన్నికలకు దూరంగా ఉండాలని డిమాండ్ చేసారు. నగరాన్ని అభివృద్ధి చేసింది మాజీ ఎంపీ వినోద్ కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాత్రమేనని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ లకు గుణపాఠం తప్పదని, బిజెపి, కాంగ్రెస్ లకు అభ్యర్థులు లేక తమ పార్టీ నుంచి నేతలను చేర్చుకుం టున్నా రన్నారు.. కేంద్ర మంత్రిగా బండి సంజయ్ నగర అభివృద్ధికి ఏం చేశారో చెప్పిన తర్వాతే ఓట్లు అడగాలని, కాంగ్రెస్ నేతలు రాజేందర్ రావు, నరేందర్ రెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావులు బిఆర్ఎస్ పై చేసిన ఆరోపణలన్నీ అబద్ధాలేనని తెలిపారు. కరీంనగర్ ప్రజలు విజ్ఞులనీ, నగర అభివృద్ధికి కృషి చేసేవారిని ఎన్నికల్లో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# విషాదంలోనూ మానవత్వం

- ఇద్దరికి చూపునిచ్చిన కుటుంబం
- సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదానం



**చర్చ,పెద్దపల్లి:**పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం రచ్చపల్లి గ్రామానికి చెందిన ఐత చంద్రయ్య(65) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. కుటుంబాన్ని విషాదంలో ను ఆయన కుటుంబ సభ్యులు నేత్ర దానానికి నిర్ణయం తీసుకున్నారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించేందుకు మృతుని నేత్రాలను దానం చేశారు. ఈ గొప్ప నిర్ణయానికి మృతుని భార్య దేవమ్మ, కుమారుడు--కోడలు వెంకటేశం--హేమ, కూతుర్లు అల్లుళ్ల గోసిక రమణి--మల్లేష్, గోసిక సుజాత--సురేష్, మనుమండ్లు, మనమరాండ్లు కృతిక, లీస్, సిద్ధార్థ్, ప్రణీత్, అశ్విత్, క్షేత్ర ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు ఆధ్వర్యంలో, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతుని కార్నియాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. గ్రామంలో స్ఫూర్తిగా నిలిచిన ఈ కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి ప్రతినిధులు సానా రామకృష్ణారెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, వాసు, వెద్దీ కవిత, రఘురామ్‌లతో పాటు రామగుండం లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎల్లప్ప, సారయ్య, రాజేంద్ర కుమార్, ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి, పి. మల్లికార్జున్ తదితరులు అభినందించారు. నేత్రదాత చంద్రయ్య కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, వారి నిర్ణయం సమాజానికి ఆదర్శమని కొనియాడారు.

# వేమన పద్య పఠన పోటీలలో టాలెంట్ స్కూల్ విద్యార్థులకు బహుమతులు...




**చర్చ, సత్తుపల్లి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురంలో ఉన్న వేమన ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వేమన పద్య పటన పోటీల లో స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ 2వ తరగతి విద్యార్థులు పి శ్రీ మాన్విత, వి స్నేహ సాయి, ఎం జాన్విక, జె శ్రీ రిశ్వంత్, షేక్ ఆస్పియా 100 పద్యాలు చూడకుండా దారళంగా చెప్పి షీల్డ్, ప్రశంసా పత్రాలు, వేమన బుక్స్ బహుమతులు గా పొందారు. విజేతలను టాలెంట్ స్కూల్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టాలెంట్ స్కూల్ కరెస్పాండెంట్ పులి శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ వేమన పద్యాలు చదవటం వల్ల నైతిక మానవ విలువలు పెంపొందిస్తాయని, మాతృభాష పట్ల మమకారం జ్ఞాపకశక్తిని పెంచుతాయని అన్నారు. టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ పులి అరుణ గారు మాట్లాడుతూ యోగివేమన తన పద్యాల ద్వారా తెలుగు ప్రజల జీవితాలను, సమాజంలోని మంచి చెడులను సామాన్య మానవులకు సైతం సులభంగా అర్థమయ్యేలా సరళమైన భాషలో వివరించారని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్చార్జ్ శంకర్ మరియు ఉపాధ్యాయులు విజయలక్ష్మి, గంగాదేవి, మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**చర్చ:వైరా :** వైరా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాందాస్ నాయక ప్రారంభించారు. వైరా ఎస్సై పుష్పాల రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ రోడ్డుభద్రత అవగాహన కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని ప్రయాణించండి జీవించండి. అని నినాదంతో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని. ట్రాఫిక్ రూల్స్ అందరూ పాటిస్తే ఎటువంటి ప్రమాదాలు జరగమని ఆయన అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఆయన తెలిపారు. ప్రమాదాలు నివారిస్తే ప్రతి కుటుంబం ఆనందంగా ఉంటుందని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై పుష్పాల రామారావు. రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ పి సి సి కార్యదర్శి కట్ల రంగన్న. మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు. మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు. రాంపుడి రోశయ్య. పొదిల హరినాథ్ పాలేటి నరసింహారావు కన్నెగంటి నాగేష్ డాక్టర్ కాపా మురళీకృష్ణ గరిడేపల్లి కిషోర్ పమ్మి అశోక్ ధర్నా రాజశేఖర్. చెరుకూరి కిరణ్. దాసరి దానియల్. మిట్టపల్లి నాగి. బీడీకే రత్నం. పెద్దప్రోలు లక్ష్మయ్య. మాజీ కౌన్సిలర్ బత్తుల గీత. గుడిపూడి సురేష్. వీరంశెట్టి సీతారాములు.తదితరులు పాల్గొన్నారు

## వైరా మున్సిపల్ చైర్ పర్సన్ బరిలో య డ్లపల్లి వనజ



చర్చ:వైరా :వైరా మున్సిపల్ చైర్ పర్సన్ రేసులో ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్లపల్లి వీరయ్య చౌదరి సతీమణి శ్రీమతి ఎడ్లపల్లి వనజ చైర్పర్సన్ బరిలో ఉన్నారు మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా గా వనజ పని చేశారు ఉపము ఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అడుగుజాడల్లో నడుస్తూ కాంగ్రెస్ పార్టీలో చురుకైనా నాయకత్వం లక్షణం కలిగిన వనజ గడచిన శాసన సభ ఎన్నికల్లో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విజయం కోసం ఆమె ఎంతో కృషి చేశారు కాంగ్రెస్ పార్టీలో ఆమెభర్తఅ డుగుజా డల్లో నడుస్తూ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం తమ వంతు పాత్ర వహించారు. మల్లు భట్టి విక్రమార్క పాదయాత్రలో మధిర వైరా నియోజక వర్గాలో ఆమె పాల్గొన్నారు. మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్ ప్రస్తుత జిల్లా పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ కుటుంబానికి ఎంతో సన్నిహిత ంగాఉంటున్నారు. విద్యావంతురాలుఅయినవనజ సమస్యల పట్ల అవగాహనతోవ్యక్తి మున్సిపల్ బరిలో ఉంటే అభివృద్ధి మరింతగా ముందుకు సాగుతుందని పలువురు తెలుపుతున్నారు. ఏది ఏమైనప్పటికీ మల్లు భట్టి విక్రమార్క కుటుంబానికి దగ్గరగా ఉన్న వనజ రాజకీయ ప్రాధాన్యత కూడా కలిసి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ఆర్ అండ్ ఆర్ దరఖాస్తులు పరిశీలన



చర్చ :ప్రతినిధి కుక్కునూరు :కుకునూరు మండల కేంద్రంలోని ఏ బ్లాక్ లో పెండింగ్లో ఉన్న పోలవరం నిర్వాసితుల పేర్లను రెవెన్యూ అధికారులు పరిశీలించారు. ఆమెరకు రెవెన్యూ అధికారులు ఏ బ్లాక్ గొమ్ముగూడెం గ్రామంలో గల్లంతయిన నిర్వాసితుల కుటుంబాలను విజిట్ చేశారు.గల్లంతయిన పేర్ల సంబంధించి తగిన ఆధారాలను రెవెన్యూ అధికారులు స్వీకరించారు. దాంతోపాటు నిర్వాసితులకు సంబంధించి విచారణలో భాగంగా గ్రామస్తులను వాస్తవాలను అడిగి తెలుసుకున్నారు కాగా కుక్కునూరు మండలం
మొదటి కాంటూరు పరిధిలో పలు గ్రామాలుముంపునకు గురికానుంది. కాగా అందులో భాగంగా పునరావాస ప్రక్రియను వేగవంతం చేస్తుంది.

## అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా )
## 14వ జాతీయ మహాసభల కరపత్రం ఆవిష్కరణ



చర్చ బెల్లంపల్లి :బెల్లంపల్లిలో సీఐటీయూ ఆఫీస్ ఆవరణలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా 14వ జాతీయ మహాసభల కరపత్రాన్ని మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు చల్లూరి దేవదాస్, జిల్లా అధ్యక్షురాలు సమ్మక్క మాట్లాడుతూ ఈనెల 25 నుండి 28 వరకు హైదరాబాదులో జరిగే మహాసభలను విజయవంతం చేయాలని అదేవిధంగా 25వ తారీకు హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్ బాస్ భవన్ గ్రౌండ్లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని, బెల్లంపల్లి ప్రజలు హైదరాబాదులో జరిగే మహిళా మహా ప్రదర్శనకు పెద్దఎత్తున తరలి రావాలని కోరారు, ఈ యొక్క సభకు సభ అధ్యక్షులు పీకే శ్రీమతి హైద్వజాతీయ అధ్యక్షురాలు వక్తలు ఐద్వజాతీయ పాట్రన్ మాజీ ఎంపీ బృందా కారత్, దావాలే ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి సుభాషిని ఆలీ ఐద్వా జాతీయ ఉపాధ్యక్షురాలు మాజీ ఎంపీ.ఎస్ పుణ్యవతి ఐద్వజాతీయ కోశాధికారి. జూలకంటి రంగారెడ్డి ఆహ్వాన సంఘం అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే. ఆహ్వానం మల్లు లక్ష్మి ఐద్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. వందన సమర్పణ అరుణ జ్యోతి ఐద్వ రాష్ట్ర అధ్యక్షురాలు తదితర నాయకులు పాల్గొంటారు. దేశ నలుమూలల నుండి ఈ మహాసభకు వెయ్యి మంది ప్రజాప్రతినిధులు హాజరవుతున్నారు కాబట్టి ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వేముల పుష్పలత జి రేణుక, ఆర్ సుజాత, ఏం భాగ్యలక్ష్మి, ఎస్డి.కరుణిస సిహెచ్ శాంత, ఈ చంద్రకళ, జి లక్ష్మి, ఎండి షేర్ ,పాబా బి పద్మ ,జై లక్ష్మి ,ఎస్ పద్మ, పోచమ్మ , లక్ష్మి ఎం లీలావతి, తదితరులు పాల్గొన్నారు

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల అప్పగింత




చర్చ బెల్లంపల్లి :బెల్లంపల్లి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఇద్దరు యువకులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను పోలీసులు గుర్తించి వారికి అప్పగించారు. ఈ విషయాన్ని మాదారం ఎస్సై సౌజన్య తెలిపారు.మాదారం--3 ఇంక్?లైన్ గ్రామానికి చెందిన చిలువేరి సాయికిరణ్ (సామ్సంగ్ మొబైల్), రేపల్లెవాడ గ్రామానికి చెందిన ఉరడి సాయికుమార్ (రియల్?మీ మొబైల్) ఇటీవల తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకుని స్థానిక పోలీస్ స్టేషన్?తో పాటు సీఈఐఆర్ పోర్టల్?లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఫిర్యాదుల ఆధారంగా విచారణ చేపట్టి మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అందజేశామని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్?లు పోగొట్టుకున్న వారు వెంటనే సీఈఐఆర్ పోర్టల్?లో దరఖాస్తు చేసుకోవాలని, తద్వారా పోలీసు శాఖ పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి తిరిగి అందజేయడం జరుగుతుందని ఎస్సై సౌజన్య సూచించారు.


## తోటి కార్మికులు చేయూత



చర్చ ; ములకలపల్లి: మండలంలోని పాత గంగారం గ్రామానికి చెందిన కార్మికుడు ముత్యాలు ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులను పరామర్శించిన ఏఐటీయూసీ (ూ×ుఖజ) నాయకుల దశదినకర్మల నిమిత్తం 50 కేజీల బియ్యాన్ని కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న తోటి కార్మికులకు సహాయం చేసుకోవాలని, తమకు తోచినంత సహాయం చేయడంతో పాటు ఆ కుటుంబాన్ని పరామర్శించడం ద్వారా బాధిత కుటుంబాలకు మనోధైర్యం కల్పించవచ్చని తెలిపారు. ఆపదలో ఉన్న కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి తోటి కార్మికులపై ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎస్?కే జబ్బార్, గద్దల మహేష్, చాప వెంకటేష్, చిట్టిబాబు, కొరస పొట్టి, కుంజా రవి, రాము తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల బలోపేతం, గ్రామీణ ఉపాధి విస్తరణ లక్ష్యంగా భవనాల నిర్మాణం, భూ సమస్యలపై జిల్లా స్థాయి సమీక్ష

**– జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**





చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతం, గ్రామీణ జీవనోపాధి అవకాశాల విస్తరణ లక్ష్యంగా చేపట్టనున్న వివిధ భవనాల నిర్మాణాలు, భూమి సేకరణ, భూ పరిపాలన అంశాలపై మంగళవారం జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ నిర్వహించారు.ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనలతో కలిసి భద్రాచలం సబ్ కలెక్టర్ మృణల్ శ్రేష్ట, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సెర్ప్ డీపీఎంలు, ఏపీఎంలు తదితర సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి గ్రామపం చాయతీలో ఎస్హెచ్జీ ఫెడరేషన్ భవనాల నిర్మాణానికి 200 చదరపు గజాల విస్తీర్ణంలో అనువైన ప్రభుత్వ భూమిని గుర్తించాలని ఆదేశించారు. ఈ భవనాలు పేద మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు ఉపయోగపడతాయని తెలిపారు. అవసరమైతే అదనపు భవనాల నిర్మాణానికి కూడా స్థల సేకరణ చేపట్టాలని సూచించారు.మండల కేంద్రాల్లో మండల సమాఖ్య (మండల సమైక్య) భవనాల నిర్మాణానికి అల్లాపల్లి, అన్నపురెడ్డిపల్లి, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, కరకగూడెం మండలాల్లో 400 చదరపు గజాల విస్తీర్ణంలో భూమిని గుర్తించాలని ఆదేశించారు. ఎంపీడీవోలు తహసీల్దార్లకు స్థల కేటాయింపుకు సంబంధించి తక్షణమే దరఖాస్తు చేయాలని తెలిపారు. చండ్రుగొండ, ఇల్లందు, ములకలపల్లి, ఆళ్లపల్లి, అన్నపురెడ్డిపల్లి, అశ్వరా వుపేట మండలాల్లో ఆహార ధాన్య నిల్వ గోదాముల నిర్మాణానికి 450 చదరపు గజాల విస్తీర్ణంలో భూమి సేకరణను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ గోదాములు వర్షాకాలంలో ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేయడానికి దోహదపడతాయని అన్నారు.ప్రతి మండల కేంద్రంలో 200 చదరపు గజాల విస్తీర్ణంలో లైవ్?లిహుడ్ వర్క్షెడ్ల నిర్మాణం ద్వారా మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, మహిళా సమాఖ్య భవనాల సమీపంలో అనువైన స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. స్థల సేకరణలో ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన స్కెచ్?లు, అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. దాతల నుండి స్వీకరించే భూములను చట్టబద్ధంగా, నిబంధనల ప్రకారం మాత్రమే స్వీకరించాలని స్పష్టం చేశారు.
రెండు రోజుల్లో స్థల సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని, పంచాయతీ సెక్రటరీలు, జీపీఓలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఇప్పటికే గుర్తించిన స్థలాలకు సంబంధించిన రెగ్యులరైజేషన్ అంచనాలను వెంటనే సమర్పించాలని తెలిపారు.భూభారతి పోర్టల్లో 60 రోజులకు మించి పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వారం రోజుల్లో పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ను వేగవంతంగా పూర్తి చేయాలని, 70 శాతం కంటే తక్కువ మ్యాపింగ్ ఉన్న ప్రాంతాల్లో ద్వారా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.
భూ సేకరణకు సంభందించిన సర్వే పనులు వేగవంతం చేయాలని, జాతీయ రహదారులు, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు సంబంధించిన భూ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. అలాగే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్, నవోదయ పాఠశాలలకు సంబంధించిన భూ సేకరణను పూర్తి చేయాలని ఆదేశించారు.
జిల్లాలోని ఏడు మండలాల్లో చేపట్టనున్న రీ-సర్వే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమమని, భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ఇది దోహదపడుతుందని అన్నారు. జీ సర్వేలో భాగంగా భూ సంబంధిత పత్రాలు సరిచూడటానికి అవసరమైన పత్రాలు అందుబాటులో ఉండేలా గ్రామాల్లో టామ్టామ్, ప్రచారం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఆర్ఎస్ఆర్ విస్తీర్ణం కంటే అధికంగా ఉన్న భూములను గుర్తించి, ఆన్లైన్ పహానీల ఆధారంగా నివేదికలు తయారు చేసి, గ్రామ పరిపాలన అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ప్రతి మండలంలో ఉన్న ప్రధాన భూ సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను గుర్తించి, ప్రతి సంవత్సరం వరదలకు గురయ్యే ప్రాంతాలపై ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ భవనాల అవసరాలను గుర్తించి కేటాయింపులు సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్కు అవసరమైన భూమిని సేకరించి ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా గ్రామాలకు ఆదాయం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల సెన్సస్ సర్వే జాతీయ స్థాయిలో జరుగుతున్న నేపథ్యంలో, చిన్న నీటిపారుదల వనరుల వివరాలను సేకరించి ఆన్లైన్ యాప్లో నమోదు చేయాలని, ఈ సర్వేను జనవరి 25లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# అణగారిన వర్గాలకు కాంగ్రెస్ వ్యతిరేకమే

- ఎమ్మెల్యే పూల్ సింగ్ మాటలే నిదర్శనం
- పూల్ సింగ్ ను బహిరంగంగా ఉరి తీయాలి
- జగిత్యాల జిల్లా బిజెపి నాయకులు డిమాండ్



చర్చ,జగిత్యాల: అణగారిన వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీలకు కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి వ్యతిరేకమని, మధ్యప్రదేశ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే పూల్ సింగ్ బరయ్య బీసీ ఎస్సీ ఎస్టీ మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలే నిదర్శనమని బిజెపి జిల్లా నాయకులు రాగిల్ల సత్యనారాయణ, కోశాధికారి సుంకేటి దశరథ రెడ్డి, మర్రి పెల్లి సత్యమ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ ఆదివాసి కులాలలో అందగత్తెలు ఉండరని, అయినా వారిపై లైంగిక దాడులు జరుగుతున్నాయన్నారు. వారితో సంభోగం జరిపితే తీర్థయాత్రలకు వెళ్లొచ్చినంత పుణ్యం దక్కుతుందని మాట్లాడడం అణగారిన వర్గాలను అవమానించడమే నన్నారు. లైంగిక దాడి చేస్తే పుణ్యం దక్కుతుందని పురాణాల్లో రాసిఉందని కాబట్టి తీర్థయాత్రకు వెళ్లలేని వారు అందుకు ప్రత్యామ్నాయంగా ఎస్సీ ఎస్టీ బీసీ మహిళలపై లైంగిక దాడులు చేస్తున్నారని వ్యాఖ్యానించడం యావత్ మహిళా లోకానికే అవమానకరమని మండి పడ్డారు. స్త్రీని దేవత రూపంలో చూసే భారతదేశంలో ఇలాంటి దుర్మార్గులు ఉండడం సిగ్గు చేటని ఇలాంటి ఎమ్మెల్యే పూల్ సింగ్ లను బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా అసలు మహిళల అనుమతి లేనిదే మానభంగాలు జరగవని అత్యాచారం జరిగే సమయంలో మహిళలు కూడా అందుకు సహకరిస్తున్నారని చేసిన వ్యాఖ్యలు కోట్లాది మహిళల హృదయాలను గాయపరిచాయని ఆవేదన వ్యక్తం చేశారు. వస్త్రధారణ విషయంలో నటి అనసూయ చేసిన వ్యాఖ్యలకు మద్దతు తెలిపిన మహిళా సంఘాలు, మహిళా కమిషన్, దళిత సంఘాలు, క్యాండిల్ ర్యాలీలు చేసేవాళ్లు తుక్డే తుక్డే గ్యాంగుల నోర్లు ఎందుకు మూతపడ్డాయని వీరంతా ఎమ్మెల్యే పూల్ సింగ్ విషయంలో ఎందుకు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేముల రోహిత్ దళితుడని అతనికి జరిగిన కుల వివక్ష పై చట్టం తీసుకువస్తావన్న ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలను కించపరిచేలా సొంత పార్టీ ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే పూల్ సింగ్ శాసనసభ సభ్యత్వాన్ని వెంటనే రద్దుచేసి కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి జైలుకు పంపించి సత్వర విచారణ జరిపించి శిక్ష పడేలా చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో మాజీ కౌన్సిలర్ కాయితీ శంకర్, పట్టణ నాయకులు రాపర్తి రాజ్ కుమార్, బైరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు..

## ఇల్లందు మున్సిపాలిటీలో ఎమ్మెల్యే కోరం కనకయ్య సుడిగాలి పర్యటన







చర్చ, ఇల్లందు:సిఆర్ క్లబ్ వేదికగా ఇల్లందు టౌన్, మండల పరిధిలోని 40 మంది సిఎంఆరఎవతీచఫ్, 30 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులు అందజేసారు. ప్రమాదవశాత్తు విధ్యుత్ ఘాతంతో మరణించిన గేదల యజమానులు ఇద్దరికి 80వేల రుపాయల నష్టపరిహారం చెక్కులు విధ్యుత్ శాఖ అధ్వర్యంలో ఎమ్మెల్యే అందజేసారు. ఆరో వార్డు పరిధిలో మహిళా సంఘం భవనంలో ఇల్లందు మున్సిపాలిటి పరిధిలోని 312 మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు 95 లక్షల 35 వేల 570 రుపాయల వడ్డీ లేని రుణాల చెక్కు ఎమ్మెల్యే పంపిణీ చేసారు.ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం నూతన రేషన్ కార్డులు ఇస్తున్నాం సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం.ప్రజా ప్రభుత్వంలో మహిళా సోదరీమణులకు పెద్దపీట వేస్తూ రాజకీయ రంగంలో ప్రాముఖ్యతను ఇస్తూ, వడ్డీ లేని రుణాలు ఇందిరమ్మ ఇల్లు, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలు అమలు చేసుకుంటూ వెళుతున్నాం.గత పాలకుల పాలనలో దాచుకోవడం, దోచుకోవడం తప్ప ప్రజలను పట్టించుకున్న దాఖలాలు లేవు.కొద్ది రోజుల్లో జరగబోయే మున్సిపాలిటి ఎన్నికల్లో మీ మీ ప్రాంతాలలో మీకు మంచి చేసే నాయకుడిని ఎంచుకోండి, ప్రజలకు ఉపయోగపడే నాయకుడిని గెలిపించండని కోరారు.ఈ కార్యక్రమం లో వారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు ఇల్లందు మున్సిపాలిటి మాజీ చైర్మెన్లు యదలపల్లి అనసూర్య, దమ్మాలపాటి వెంకటేశ్వరావు, మాజీ వైస్ చైర్మెన్లు పులిగండ్ల మాధవరావు, జానిపాషా, ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాంమహేష్, ఇల్లందు టౌన్,మండల అధ్యక్షులు దొడ్డా డానియల్, పులి సైదులు, టౌన్ నాయకులు మడుగు సాంబమూర్తి,బోళ్ళ సూర్యం,చిల్లా శ్రీనివాస్, ఎస్కే జానిపాషా, మాజీ కౌన్సర్లు అంకెపాక నవిన్, కమల్ కోరి, నాయకులు సుదర్శన్ కోరి, గుడివాడ వీరభద్రం, గోచికోండ శ్రీదేవిసత్యనారయణ, గొపాగాని రాజు, సర్పంచులు పాయం లలిత, తాటి యశోద, మోకాళ్ళ లావణ్య, మెచ్చాసాయమ్మ, బానోత్ శారద, వల్లాల మంగమ్మ,ధనసరి స్రవంతి, సనప సావిత్రి, పాయం స్వాతి, నాయకులు పూనెం సురేందర్ కాకటి భార్గవ్, తాటి భిక్షం, ధనసరి రాజు, అరెం కిరణ్, పడిగ సంపత్, దండుగుల శివ, పలు వార్డులలో ముఖ్య నాయకులు,కార్యకర్తలు,మాజీ కౌన్సలర్స్ తదితరులు పాల్గోన్నారు

# సత్తుపల్లి ఏరియా ఏరియా ఐయన్.టియుసి వైస్ ప్రెసిడెంట్ గా బిజ్జా కోటేశ్వర్ రావు నియామకం



చర్చ, సత్తుపల్లి:సత్తుపల్లి ఏరియా సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ -- ఐయన్టీయుసి వైస్ ప్రెసిడెంట్?గా బిజ్జా కోటేశ్వర్ రావు ని నియమిస్తూ నియామక పత్రాన్ని ఐయన్టీ యుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అందజేశారు.
ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, సత్తుపల్లి ఏరియాలో యూనియన్ను మరింత బలోపేతం చేయడంతో పాటు, కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని కోటేశ్వర్ రావు కి సూచించారు. అలాగే ప్రతి కార్మికుడికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యలను యాజమాన్య దృష్టికి తీసుకెళ్లే బాధ్యతను సమర్థంగా నిర్వర్తించాలని ఆకాంక్షించారు.నూతనంగా ఏర్పడిన సత్తుపల్లి ఏరియాకు వైస్ ప్రెసిడెంట్?గా నియమితులైన సందర్భంగా కోటేశ్వర్ రావు మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన యూనియన్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి కి, అధ్యక్షులు
డా. జి. సంజీవ రెడ్డి కి, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కి, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ కి మరియు కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ రజాక్ కి ప్రత్యే కంగా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా, కార్మికుల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, భద్రతా ప్ర మాణాల మెరుగుదల కోసం యూనియన్ తరఫున నిరంతరం పోరాటం
చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఐయన్టీయుసి యూనియన్ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

# మున్సిపల్ బరిలో డాక్టర్ కాపా చంద్రకళ

- సేవే పరమ వారిదిగా ఆమె సేవలు
- లయన్స్ క్లబ్బులో చురుకైన పాత్ర









చర్చ:వైరా :డాక్టర్ కాప చంద్రకళ గత 20 సంవత్సరాలుగా వైద్య వృత్తిలో వైరా మండలం మరియు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో గైనకాలజీ విభాగంలో విశేష సేవలు అందిస్తూ ఖమ్మం జిల్లాలోని ప్రముఖ గైనకాలజీ నిపుణులు (చల్లని కాన్పుల తల్లి) గా మంచి పేరు సంపాదించారు. భర్త డాక్టర్ కాపా మురళీకృష్ణ అనెస్థిషియా వైద్యునిగా ఉంటూ సేవారంగంలో విశిష్టమైన పేరు సంపాదించారు. డాక్టర్ కాపా చంద్రకళ వైద్య వృత్తిలో ఫుల్ బిజీగా ఉంటూ కూడా సేవ రంగంలో భర్తకు పూర్తి సహాయ సహకారాలు అందించిన వ్యక్తి గా ఉన్నారు. వైరా లయన్స్ క్లబ్ సభ్యురాలుగా ఆమె ఉన్నారు ఉంటూచిన్నప్పటి నుంచి చదువులో చురుకుగా ఉంటూ ఉన్నత ర్యాంకులు సంపాదించి ఎంబిబిఎస్ ఎండిఓబిజి గ్రాడ్యుయేషన్ గవర్నమెంట్ కాలేజ్ లో పూర్తి చేశారు. 2007వ సంవత్సరం నుండి వైరాలో ఆమె భర్త సహకారంతో మురళి కృష్ణ హాస్పిటల్ స్థాపించి కొన్నివేల తల్లుల కలలకు ఆనందానికి కారణమయ్యారు. వారు ప్రజలకు చేసిన సేవ ప్రతి ఇంట్లో ఏదో ఒక రూపంలో కనబడుతుంది అంటే అతిషయోక్తి కాదు.విద్యార్థులకు ఎడ్యుకేషన్ సపోర్ట్ మరియు మహిళలకు ఆర్థిక భరోసా (కుట్టు మిషన్లు, తోపుడు బండ్లు) కొన్ని వేల మందికి కంటి చూపును ప్రసాదించడం గవర్నమెంట్ బడులల్లో మౌలిక వసతులు కల్పించడంలోనూ ఎవరికి ఏ కష్టం వచ్చినా నేను ఉన్నానన్న భరోసా కల్పించడంలోనూ వారికి పెట్టింది పేరు.వీరి పాప కూడా తల్లిదండ్రుల బాటలోనే వైద్య వృత్తిని స్వీకరించి త్వరలో గైనకాలజీ ఎండిపూర్తి చేస్తున్నారు. వైరా మున్సిపల్ బరిలో అవకాశం వస్తే నిలబడటానికి ఆమె సన్నద్ధవ ంవుతున్నారు ఇటువంటి సేవ మూర్తి చంద్రకళకు రాజకీయ ప్రాధాన్యత కూడా కలిసి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది

# వడ్డీ లేని రుణాలు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్




చర్చ:వైరా : వైరా మున్సిపల్ కార్యాలయం నందు వైరా మున్సిపాలిటీ పరిధిలోని వివిధ మహిళా సంఘాలకు సుమారు ఒక కోటి 54 లక్షల రూపాయల విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను ఎమ్మెల్యే రామదాసు నాయక్ పంపిణీ చేశారు. మెప్మా టిఎంసి సుజాత అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ. మహిళలను లక్షాధికారులు చేయాలని ఉద్దేశంతో ప్రజాపాలనలో ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు వడ్డీ లేని రుణాలను ఇతన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గతంలో పరిపాలించిన టిఆరచవతీతీచస్ మహిళలను మోసం చేసిందని ఆయన అన్నారు. మహిళలకు ఉచిత బస్సు. ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్తు ఇందిరమ్మ ఇల్లు వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ పార్టీ అని గతంలో ప్రైవేటు ఫైనాన్స్ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు డబ్బులు తీసుకుని ఆత్మహత్యలు చేసుకున్న వారు చాలామంది ఉన్నారని రాష్ట్రంలో పేదవారు అప్పులు పాలు కాకుండా మహిళలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి మహిళలకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేసిందని ఆయన అన్నారు. పదేళ్లలో టిఆరచవతీతీచస్ కనీసం ఒక రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని 10 ఏళ్లలో మునిసిపాలిటీ పరిధిలో ఒక్కరికైనా ఇల్లు మంజూరు చేశారా అని. కేవలం రెండేళ్లలోనే ఒక మునిసిపాలిటీ పరిధిలోనే 500 ఇల్లు మంజూరు చేశామని ఆయన అన్నారు. మరో రెండు నెలలో మరో 500 ఇల్లు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. 20 వార్డులలో నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ పిసిసి కార్యదర్శి కట్ల రంగన్న. జడ్పీ సీఈవో దీక్ష రైనా. మెప్మా టిఎంసి సుజాత. మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారావు పట్టణ అధ్యక్షుడు ఏదునూరి. సీతారాములు మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి. ధర్నా రాజశేఖర్ మున్సిపల్ కమిషనర్ గురు లింగం తదితరులు పాల్గొన్నారు

# సత్తుపల్లి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

- 800 రోజులుగా మీల్స్ ఆన్ వీల్స్
- ప్రతిరోజు 150 మందికి

అల్పాహారం

- పేదల ఆకలి మంటలు ఆర్పివేత
- సేవలు అభినందనీయం... ఎం వి ఐ శ్రీనివాసరావు






చర్చ, సత్తుపల్లి: ప్రతిరోజు ఉదయం 7:30 కల్లా నిరుపేదల ఆకలి తీర్చడమే ధ్యేయంగా సత్తుపల్లి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రి మరియు బస్టాండ్ సెంటర్లో చేపట్టిన "మీల్స్ అని వీల్స్" కార్యక్రమం మంగళవారం నాటికి 800 రోజుకు చేరింది. ప్రతిరోజు 150 మందికి ఈ రకంగా అల్పాహారం అందిస్తున్నారు. 800 రోజు కార్యక్రమానికి సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే. ఎన్.శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా, దాతగా పాల్గొన్నారు.ఆయనమాట్లాడుతూ...క్రమం తప్పక ంం డా, సమయపాలన పాటిస్తూ..ప్రతిరోజు ఉదయం 7:30 గంటలకు కేపీఆర్ గౌతమ్ స్కూల్లో అల్పాహారం వండించి ప్రత్యేక వాహనంపై తెచ్చి యాచకులు, రోగులు, నిరుపేదలకు సకాలంలో, సమయానికి వడ్డించడం విశేషమని ఇందుకు సేవలందిస్తున్న వారిని అభినందించారు. సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రి లో రోగులకు, బస్టాండ్ సెంటర్లో యాచకులు, వృద్ధులు, నిరుపేదలకు అల్పాహారం అందజ ేస్తున్నట్లు తెలిపారు.సత్తుపల్లి లైన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రవికుమార్ , మందపాటి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో ఈ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ ప్రైవేట్ పాఠశాలల సంఘ( ట్రస్మా) అధ్యక్షులుపసుపులేటి నాగేశ్వరరావు, లైన్స్ క్లబ్ బాధ్యులు కొత్తూరు సత్యనారాయణ, దొడ్డ కృష్ణయ్య, చెన్నారెడ్డి, పెనుగొండ రమేష్, రమణ, సలీం, శ్రీను, వలి, యూనిస్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి

- ఎస్పీ రోహిత్ రాజు
- పాల్వంచ కేఎల్ఆర్ ఇంజనీరింగ్
- కళాశాలలో పాల్వంచ పోలీసుల
- ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ






చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి,ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినూత్న కార్యక్రమమే అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు పాల్వ ంచలోని కేఎల్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలోని విద్యార్థులకు అవగాహన కల్పించారు.పాల్వంచ పోలీసుల ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. పాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా కొన్ని వీడి యోలు,ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు భద్రతా నియమాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం,సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు.రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా, లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ, నిబంధనలను2026 ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కోరారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు.విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తమ తల్లీదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా నడుచుకుంటూ మంచిగా చదువుకుని క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని అకాక్షించారు.

అనంతరం సైబర్ నేరాలపై ఎస్పీ అవగాహన కల్పించారు. అత్యాశకు పోయి త్వరితగతిన డబ్బును సంపాదించాలనే ఆలోచనతో చాలామంది సైబర్ నేరాల బారిన పడి కష్టపడి సంపాదించిన నగదును కోల్పోతున్నారని తెలిపారు. చదువు కున్నవారే ఎక్కువమంది సైబర్ నేరాలు మారిన పడుతున్నారని తెలిపారు.ఓటీపి,హనీ ట్రాప్,ఆన్లైన్ ట్రేడింగ్,సోషల్ మీడియాల ద్వారా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు.గంజాయి సేవిస్తూ పట్టుబడితే జైలుకే

ప్రభుత్వ నిషేధిత గంజాయిని ఎవరైనా సరఫరా చేస్తున్నట్లుగానీ,సేవిస్తున్నట్లు గానీ తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. చాలామంది యువత గంజాయి మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవి తాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా గం జాయి సేవిస్తూ పోలీసులు పట్టుబడితే కేసు నమోదు చేయడమే కాకుండా జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,జిల్లా రవా ణాధికారి భూషితా రెడ్డి,మోటారు వాహనాల అధికారి వెం కట రమణ,కళాశాల చైర్మన్ నాగమణి,డైరెక్టర్ సిద్దార్థ్ రెడ్డి, పాల్వ ంచ సీఐ సతీష్,ఎస్సై సుమన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే





చర్చ, సత్తుపల్లి: సత్తుపల్లిమునిసిపాలిటీ పరిధిలో 50 లక్షల రూపాయల పలు అభివృద్ధి పనులకు మంగళవారం రోజు శంకుస్థాపనలు చేశారు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి. పట్టణంలోని జవహర్ నగర్ లో ఉన్న ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణానికి, అలాగే ఎన్టీఆర్ నగర్ మసీదుకు షెడ్డు నిర్మాణానికి, అలాగే సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ , ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ కమిషనర్ నరసింహ,చల్లగుళ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, జామే మస్జిద్ కమిటీ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, సెక్రటరీ ఎండి కమల్ పాషా, తోట సుజల రాణి,షేక్ మౌలాలి, అబ్దుల్ అలీం,షేక్ రఫీ,షేక్ సర్దార్ బేగ్ , షేక్ రహమాన్, సయ్యద్ ఫయాజ్,కాంగ్రెస్ నాయకులు గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, షేక్ షఫీ,సుబానీ, షేక్ నాగుల్ మీరా,యండి గఫ్ఫార్, పింగిలి సామేలు, షేక్ ఇమాం,కనపర్తి కుమారి,పెద్దిరాజు,మిద్దె రామకృష్ణ, షేక్ మౌలానా, షేక్ బాజీ,అమీర్ జానీ,షేక్ యూసుఫ్, సయ్యద్ సలీం, మన్సూర్ అలీ,సయ్యద్ ఖలీల్ , రహమత్ పాషా, షేక్ ఇబ్రహీం వలీ, యండి యూనస్,యల్ ఐసి మీరా, షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు...

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు వ్యాసరచన పోటీ..



చర్చ, సత్తుపల్లి:రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక విశ్వశాంతి విద్యాలయం నందు విద్యా ర్థులకు సత్తుపల్లి డిపో మేనేజర్ గురి జాలలక్ష్మీనారాయణ ఆదేశానుసారం అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్ ఆధ్వ ర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. రోడ్డు భద్రత మన బాధ్యత అనే అంశంపై విద్యార్థులు వ్యాసరచన రాశారు. పర్యవేక్షకులుగా నాగేశ్వరరావు వ్యవహరించారు. వ్యాసరచన పోటీల్లో 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నారు.

## జర్నలిస్టుల సంక్షేమం కోసం డబ్ల్యుజేఐ నిరంతర పోరాటం



చర్చ,అంతర్గాం:రాష్ట్రంలోని గ్రామీణ జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా(డబ్ల్యుజేఐ ) పనిచేస్తున్నదని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్ లు అన్నారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం, రామగుండం మండలాల ప్రెస్ క్లబ్ సభ్యులు మంగళవారం కరీంనగర్ లో డబ్ల్యుజెఐ నేతలను కలిశారు.ఇప్పటివరకు కొనసాగుతున్న తమ ప్రెస్ క్లబ్ లను డబ్ల్యుజేఐ అనుబంధంగా నిర్వహించుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేయగా డబ్ల్యుజేఐ నాయకులు అంగీకరించారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ, సమాజాన్ని చైతన్య పరచడంలో జర్నలిస్టులు, విద్యావేత్తల పాత్ర కీలకమన్నారు. డబ్ల్యుజేఐ కృషి వల్ల ప్రింట్ మీడియాతోపాటు టెలివిజన్, రేడియో, డిజిటల్ మీడియాల్లో పనిచేసే జర్నలిస్టులు వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, కార్మిక భద్రతా పరిధిలోకి వచ్చాయన్నారు. తమ యూనియన్ దీర్ఘకాలిక పోరాటం వల్లనే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని, దీనివల్ల ప్రింట్ జర్నలిస్టులతో సమానంగా డిజిటల్ మీడియా, టెలివిజన్, రేడియో జర్నలిస్టులూ అనేక ప్రయోజనాలు పొందనున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల్లో ఐక్యత లోపించడం వల్లనే సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. డబ్ల్యుజేఐ నాయకులను కలిసిన వారిలో ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు పంజాల రాధాస్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి సందూరి చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి కాంపెల్లి మల్లిఖార్జున స్వామి, కోశాధికారి నగునూరి రాజయ్య గౌడ్ లు ఉన్నారు.

## 2026 పరీక్ష ప్రశాంతంగా నిర్వహణ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




చర్చ, భద్రాద్రి కొత్తగూడెం: జిల్లాలోని అబ్దుల్ కలాం ఇన్?స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్, కొత్తగూడెంలో 2026 పరీక్షను మంగళవారం ప్రశాంతంగా నిర్వహించారు. ఈ కేంద్రానికి మొత్తం 100 మంది అభ్యర్థులకు కేటాయింపు ఉండగా, 91 మంది హాజరయ్యారు. 9 మంది గైర్హాజరయ్యారు. పరీక్ష ప్రారంభం నుండి ముగింపు వరకు ఎలాంటి అంతరాయాలు లేకుండా సజావుగా కొనసాగినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. పరీక్ష నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేపట్టినట్లు తెలిపారు.

## సీఎం కప్ 2025 మండల స్థాయి క్రీడా పోటీల నిర్వహణకు సన్నాహక సమావేశం



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:సీఎం కప్ - 2025 మండల స్థాయి క్రీడా పోటీల నిర్వహణకు సన్నాహక సమావేశం మండల వనరుల కేంద్రం లో మంగళవారం మండల విద్యా శాఖాదికారిణి బి మధురవాణి అధ్యక్షతన జరిగింది. ఎంఈఓ మాట్లాడుతూ జనవరి 29 న బాలికలకు మరియు 30 న బాలురకు జరిగే మండల స్థాయి పోటీల్లో అన్ని పాఠశాలల్లో మరియు మండలం లో గల బాల బాలికలు పాల్గొనగలరని కోరినారు. ఇప్పటి వరకు 150 క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని , ఇంకా రిజిస్ట్రేషన్ కు అవకాశం ఉన్నది అన్నారు. క్రీడలు కబడ్డీ , వాలీబాల్ మరియు ఖోఖో లు జరుగును. క్రీడలు ప్రగతి మైదానంలో జరుగుతాయి. క్రీడలలో పాల్గొనే క్రీడాకారులు తమ వెంట రిజిస్ట్రేషన్ కాపీ తీసుకొని రావాలని కోరారు. ఈ సన్నాహక కార్యక్రమంలో వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆకాశవాణి కొత్తగూడెం కేంద్రంలో స్వచ్ఛత పక్వాడ కార్యక్రమం మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు నాంది






చర్చ, కొత్తగూడెం:ఆకాశవాణి కొత్తగూడెం కేంద్రం ఆవరణలో మంగళవారం స్వచ్ఛత పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెడ్ ఆఫ్ ప్రోగ్రాం కొలిపాక శంకర్ రావు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆకాశవాణి సిబ్బంది సమిష్టిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు నాంది పలికారు.
ఈ సందర్భంగా కొలిపాక శంకర్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పరిశుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే చిన్నపిల్లలకు పోషకాహారం లోపం రాకుండా పోషక ఆహారం అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ స్టాఫ్ ప్రభాకర్ రావు, ఆనందరావు, కోటేశ్వరరావు, సుగ్రీవ, నరసయ్య, అనౌన్సర్లు శ్రీనివాస్, శ్యామ్ ప్రసాద్, రచ్చ రవి, అలాగే కిరణ్ కుమారి, స్వప్న, విశాలిని, మౌనిక, ప్రియాంక, సౌజన్య, సరోజ తదితరులు పాల్గొన్నారు.
అదేవిధంగా ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు, గ్రీన్ మోటార్ వెహికల్ గార్డెన్, సింగరేణియన్ మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చే ప్రశంసలు అందుకున్న మొక్కల రాజశేఖర్ కూడా పాల్గొని మొక్కలు నాటారు.ఈ కార్యక్రమం ద్వారా పచ్చదనం పెంపొందించడంతో పాటు స్వచ్ఛత, ఆరోగ్యంపై అవగాహన కల్పించారని నిర్వాహకులు తెలిపారు.

## అవగాహన కోసం మోడల్ పాలిటెక్నిక్ పరీక్ష నిర్వహణ



చర్చ:- హుస్నాబాద్: పట్టణంలో మంగళవారం రోజు జరిగిన మోడల్ పాలిటెక్నిక్ టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మాంటిస్సోరి విద్యార్థులు. హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో 2027 సంవత్సరానికి గాను పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాసేటువంటి విద్యార్థులకు అవగాహన కోసం మోడల్ టెస్టును నిర్వహించారు. 350 పైగా విద్యార్థులు ఈ టెస్ట్ లో పాల్గొనగా మాంటిస్సోరి విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ప్రథమ బహుమతి జి.శ్రీ రామన్ సాధించాడు. దీనితోపాటుగా ఎన్. నక్షత్ర అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ మన్నన్ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మొబైల్ ఎక్స్ రే మిషన్ ప్రారంభం



చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- టీబీ వ్యాధి నివారణలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొబైల్ ఎక్స్ రే మిషన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస ముఖ్య అతిథిగా హాజరై మొబైల్ ఎక్స్రే మిషన్ ప్రారంభించారు. బీపీ, షుగర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులతో టీబీ మందులు వాడేవారు, 60 సంవత్సరాల పైబడిన వారు, బరువు తక్కువగా ఉన్నవారు, టిబి వ్యాధిగ్రస్తుల ఇండ్లలో నివాసం ఉన్నవారు ఈ ఎక్స్రే మిషన్ ద్వారా టిబి వ్యాధి నిర్ధారణ చేయడంతో పాటు టీబీ వ్యాధి వ్యాపించకుండా ఈ మొబైల్ ఎక్స్రే మిషన్ ద్వారా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మొబైల్ ఎక్స్రే మిషన్ ను చందుర్తి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి, మండల డెవలప్మెంట్ ఆఫీసర్, మండల సర్పంచులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత, ప్రోగ్రాం ఆఫీసర్లు, డాక్టర్లు సంపత్, అనిత, వేణుగోపాల రెడ్డి, నహిమా, టిబి యూనిట్ సంబంధించిన అధికారులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి: జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్








చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:త్వరలో జరగబోయే మున్సిపల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఉపాధి కల్ప నాధికారి శ్రీరామ అన్నారు. ఎన్నికలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు గాను ఆర్ఓలు , ఏఆర్ఓలు కు మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి కె. శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ఆర్ఓలు, ఏఆర్ఓల విధులు, బాధ్యతలను విస్తృతంగా వివరించారు.నోటీసుల జారీ నుంచి ప్రారంభించి నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన , పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించడం, ఎన్నికల గుర్తుల కేటాయింపు విధానం, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ, పోలింగ్ స్టేషన్ల పరిశీలన, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, ఎన్నికల ప్రక్రి యను సమర్థవంతంగా నిర్వహించడం, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు.ఎన్నికల నిర్వహణలో పూర్తి అవగాహన కలిగి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని అధికారులు సూచించారు.
మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ఉపయోగించే ఫారాలపై, ముఖ్యంగా నామినేషన్ ఫారాల భర్తీ విధానం, జాగ్రత్తలు తదితర అంశాలను ట్రైనింగ్ అడిషనల్ నోడల్ అధికారి పి. సాయి కృష్ణ వివరించారు. అలాగే, గత ఎన్నికల సమయంలో ఎదురైన అనుభవాలు, సమస్యలు, వాటి పరిష్కారాలపై ఎంపీడీవో శ్రీనివాస్ వివరించారు.శిక్షణలో ప్రత్యేకంగా, బ్యాలెట్ పేపర్లు మరియు పోలింగ్ బాక్స్‌ల ద్వారా నిర్వహించే పురపాలక ఎన్నికల సమయంలో ప్రిసైడింగ్ అధికారులు తమ విధుల్లో అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాల్సిన అవసరాన్ని, వార్డుల వారీ పోలింగ్ కేంద్రాలను సమగ్రంగా పర్యవేక్షించి ఎన్నికల ప్రతి దశను నియమాలకు అనుగుణంగా నిర్వహించవలసిన విధానాన్ని అధికారులు హైలైట్ చేశారు.
ఈ శిక్షణ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, పాటు సుమారు 200 మంది ఆర్ఓలు, ఏఆర్ఓలు పాల్గొన్నారు.

# విద్య గిరిజన పిల్లల భవిష్యత్తుకు మార్గం

**- ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల సందర్శనలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని సాధారణ కార్యకలాపాలు, మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలు, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలపై అధికారులను అడిగి సమగ్రంగా తెలుసుకున్నారు.పాఠశాలలో గిరిజన విద్యార్థుల విద్యా అవ సరాలు, పాఠ్యపుస్తకాల లభ్యత, బోధనా విధానాలు, అకాడమిక్ సపోర్ట్ వ్యవస్థపై జిల్లా కలెక్టర్ వివరంగా ఆరా తీశారు. విద్యార్థుల సమగ్ర విద్యాభివృద్ధికి అవసరమైన అన్ని రకాల పుస్తకాలు, విద్యా వనరులు అందిస్తామని తెలిపారు. గిరిజన విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందుకు సాగేందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.పాఠశాలలోని క్రీడా మైదానం అభివృద్ధి, క్రీడా పరికరాల లభ్యత, విద్యార్థుల శారీరక ఆరోగ్యం, క్రీడల ద్వారా క్రమశిక్షణ పెంపొందించే అంశాలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతో కీలకమని తెలిపారు.
అనంతరం పాఠశాల మెస్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యత, పరిశుభ్రత, పోషక విలువలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు తగిన పోషకాహారం తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
పాఠశాల ప్రాంగణాన్ని పూర్తిగా పరిశీలించిన జిల్లా కలెక్టర్, అంతర్గత రహదారులు గుంతలమయంగా ఉన్న విషయాన్ని గమనించి, వాటి అభివృద్ధికి తగిన ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో సన్నిహితంగా మమేకమైన జిల్లా కలెక్టర్, గిరిజన పిల్లల అభ్యుదయానికి తనకు ప్రత్యేక ఆసక్తి ఉందని తెలిపారు. విద్యనే ఆయుధంగా చేసుకొని గిరిజన విద్యార్థుల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంలో తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు.ఈ సందర్శనలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రిన్సిపల్, బోధన బోధనేతర సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగురాలిని గర్భవతిని చేసిన కేసులో వ్యక్తికి 10 సంవత్సరాల కఠినకారాగార శిక్ష

చర్చ,కొత్తగూడెం లీగల్ సెల్: కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా కోర్టు లో వ్యక్తికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ మొదటి అదనపు జిల్లా జడ్జి ఎస్ సరిత మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా, 2022 ఫిబ్రవరి 10 న పాల్వంచ హమాలి కాలనీకి చెందిన ఆకుల చిన్నక్క మానసిక వికలాంగురాలు అయిన తన కూతుర్ని ఇంటి వద్దనే ఉంచి ప్రతిరోజు కూలి పనికి వెళ్ళేది. తన ఇంటి ముందు ఉండే ఆమె మరిది కూతురు శైలజ ఆయా గా పనిచేస్తుంది. ఆమె తన కూతుర్ని కొన్ని రోజులుగా నీరసంగా ఉండటం మరియు పొత్తికడుపు పెరగడం చూసి ఆయా ప్రెగ్నెన్సీ కిట్టు తెచ్చి పరీక్షించగా ప్రెగ్నెన్సీ పాజిటివ్ గా నిర్ధారణ అయిందని తన కూతురు మంగాను ఎవరు ఇలా చేశారని అడగగా తన కూతురు తనను వెంటబెట్టుకుని ఇంటింటికి వెళ్ళి అడుగు చుండగా హమాలి కాలనీ కి చెందిన పూనెం ప్రభాకర్ అనే వ్యక్తి తన కూతురు గుర్తుపట్టగా పూణెం ప్రభాకర్ నేనే తనతో శారీరకంగా కలిశానని చెప్పి అందరని తిట్టి మరోసారి తన ఇంటికి వస్తే చంపుతానని బెదిరించి పారిపోయినాడు అని పాల్వంచటౌన్ పోలీసు వారికి ఫిర్యాదు చేయగా అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ జే.ప్రవీణ్ కేసు నమోదు చేసుకున్నారు. అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి సత్యనారాయణ దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జీ షీట్ దాఖలు చేశారు. కోర్టు విచారణలో 14 మంది సాక్షులను విచారించారు. పాల్వంచ హమాలి కాలనీ కి చెందిన పూనం ప్రభాకర్ పై నేర అభియోగము రుజువు కాగా వివిధ సెక్షన్ల క్రింద పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు ఐదువేల రూపాయలు జరిమానా, మూడు నెలల కఠిన కారాగార శిక్ష , రెండు సంవత్సరముల కఠిన కారాగార శిక్ష మొత్తము శిక్షలు ఏకకాలంలో అనుభవించాలని తీర్పుచెప్పారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ డి. రాఘవయ్య కోర్టు లైజాన్ ఆఫీస ర్ ఎస్.వీరభద్రం (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి.సి. జే. రవి లు సహకరించారు

# మాజీ మంత్రి హరీష్ రావు పై ఆరోపణలు సరికావు




చర్చ:- హుస్నాబాద్:మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పై రాష్ట్రప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి.
ప్రజల కోసం గొంతెత్తి మాట్లాడే బి ఆర్ యస్ పార్టీ నాయకుల పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగుతుంది.
బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఎమ్ ఏ అన్వర్ పాషా
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం గొంతెత్తి మాట్లేడే బి ఆర్ యస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పై కక్ష సాధింపు చర్యలకు దిగుతుందని దానికి నిరసనగా హుస్నాబాద్ బిఆరచవతీతీచస్ పార్టీ నాయకులు మంగళవారం నాడు హుస్నాబాద్ మున్సిపల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం బిఆరచవతీతీచస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎంఏ అన్వర్ పాషా మాట్లాడుతూ
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజల కు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ప్రజల దృష్టి మళ్ళించేశీదుకు బి ఆర్ యస్ పార్టీ నాయకుల పై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేయడానికి ప్రయత్నం చేస్తుందని, మున్సిపల్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో బి ఆర్ యస్ పార్టీ నాయకుల గొంతులు నొక్కి ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ విధానాల పై మాట్లాడకుండా చేయడమే రేవంత్ సర్కార్ పని పెట్టు కుందని, బి ఆర్ యస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం బెదిరింపులకు గురి చేసినా భయపడదని,కాంగ్రెస్ పార్టీ అధికారం లోకీ వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకోవడం తప్ప రైతులకు చేసింది ఏమి లేదని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కేవలం ప్రచార ఆర్భాటాలు చేయడమే కానీ పేద ప్రజలకు ఓరుగపెట్టింది ఏమి లేదని, రెండు సంవత్సరాల కాలం లో కేవలం మాజీ సీఎం కే సి ఆర్ పై ఆరోపణలతో కాలం గడిపిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం మా పాలన లో కక్ష సాధింపు లు ఉండవు అని చెప్పుకుంటూ మరో పక్క ప్రజల కోసం వాస్తవాలు మాట్లేడే నాయకులను అక్రమ కేసులతో వేదిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజా పరిపాలన పై దృష్టి పెట్టి ప్రజా సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తున్నామన్నారుబి ఆర్ యస్ పార్టీ నాయకుల పై కక్ష సాధింపు చర్యలు మానుకోకపోతే బి ఆర్ యస్ పార్టీ పోరాడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సుద్దాల చంద్రయ్య, అయిలేని మల్లికార్జున్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎమ్ ఏ అన్వర్ పాషా, బి ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు బీలునాయక్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, బూర వెంకన్న గౌడ్, చిత్తారి శ్రీనివాస్, వాల నవీన్, గందే చిరంజీవి, కుడితాటి భాస్కర్,యాస శ్రీనివాస్, మేకల వికాస్ యాదవ్, పిట్టల జ్యోతి బస్, బొల్లి శ్రీనివాస్, పూదరి రవీందర్ గౌడ్, థామస్ , కందుకూరి సతీష్, జేరిపోతుల సునీత, థామస్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ బిజెపి నాయకుల సంబరాలు



చర్చ:- హుస్నాబాద్: పట్టణంలో మంగళవారం రోజు బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ నాయకులసంబురాలు.బీజేపీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ప్రతి మూడు సంవత్సరాల ఒక్కసారి జరిగే ఎన్నికల సందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా శ్రీ. నితిన్ నబీన్ గారి ఎన్నికైన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా అవతరించిన బీజేపీలో సంస్థాగతంగా ఎన్నికలు జరుగుతున్న క్రమంలో రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా, పట్టణ,మండల అధ్యక్షులను కొత్తగా నియమించగా, జాతీయ అధ్యక్షుడిగా శ్రీ నితిన్ నబీన్ గారిని భారత ప్రధానమంత్రి గౌ శ్రీ నరేంద్ర మోదీ గారు, బీజేపీ అధిష్టానం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం శుభసూచకమని ఆనందం వ్యక్తం చేశారు. బీజేపీ యువకులను ప్రోత్సాహించడానికి 45 ఏండ్ల యువకుడికి జాతీయ పార్టీ పగ్గాలు ఇచ్చి, రాబోయే కాల ంలో యువతను ఆకట్టుకునేలా, యువతకు పట్టం కట్టడడం భారతీయ జనతా పార్టీకి శుభ పరిణామమని హర్షం వ్యక్తం చేశారు. భారత ప్రధానమంత్రి గౌ శ్రీ నరేంద్ర మోదీ గారి నాయ కత్వంలో దేశం అభివృద్ధి బాట పట్టి, ప్రజలందరు ఆనందంగా, సురక్షితంగా జీవిస్తున్నారని అన్నారు. రాబోయే హుస్నాబాద్ మునిసిపల్ ఎన్నికలో భారతీయ జనతా పార్టీకి మద్దతు పలికి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. రాబోయేది బీజేపీ ప్రభుత్వమని, కేంద్ర ప్రభుత్వం నుంచి పట్టణాలకు నిధులు మంజూరు అవుతాయని, కేంద్ర ప్రభుత్వంతోనే పట్టణాల అభివృద్ధి చెందుతుందని ప్రజలు బీజేపీ అభ్యర్థులను గెలిపిం చాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు వేల్పుల నాగార్జున్, బోడిగే వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శి బొప్పిశెట్టి సాయిరామ్, కోశాధికారి బుర్ర రాజు, కిసాన్ సంఘ్ నియోజకవర్గ ఇన్చార్జి కవ్వ వేణు గోపాల్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు బొనగిరి రవి, కాయిత అరుణ్ రెడ్డి, కాదాసు నర్సయ్య, ఆశాడపు శ్రీనివాస్, బీజేపీ మ హిళా మోర్చా నాయకురాలు లకవత్ శారద, నాయకులు ఇల్లె ందుల తిరుపతి , కాంసాని లక్ష్మణ్, పోగుల శేఖర్, దొం తరబోయిన సాంబరాజు, బొనగిరి రాజేష్, స్వామి నాయకులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ కార్యక్రమంపై అభినందనలు

- తెలంగాణ డిజిపి, ఇంటిలిజెన్స్ డిజిపిలను కలిసిన వెలిచాల రాజేందర్ రావు..
- డీజీపీ చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుంది..
- దేశంలోనే తెలంగాణలో శాంతి భద్రతలు బేషూగ్గా ఉన్నాయి..
- డిజిపి శివధర్ రెడ్డి, ఇంటిలిజెన్స్ డిజిపి విజయ్ కుమార్ కు అభినందనలు తెలిపిన వెలిచాల





చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావు హైదరాబాదులో మంగళవారం తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి, ఇంటిలిజెన్స్ డిజిపి విజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శివదర్ రెడ్డి, విజయ్ కుమార్ ను రాజేందర్ రావు శాలువాలతో సత్కరించారు. వారు రాజేంద్ర రావుకు అభినందనలు తెలిపారు.

డిజిపి, ఇంటిలిజెన్స్ డిజిపితో పలు అంశాలపై రాజేందర్రావు ఈ సందర్భంగా చర్చించారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు డిజిపి శివధర్ రెడ్డి రోడ్డు ప్రమాదాల నివారణ, మరణాల రేటును తగ్గించేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుందని తెలిపారు. రాష్ట్రంలో రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు తీవ్రంగా జరుగుతున్న దృష్ట్యా డిజిపి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గాయని, ప్రజలంతా స్వచ్ఛందంగా పోలీస్ శాఖ అధికారులకు సహకరిస్తున్నారన్నారు. డ్రగ్స్ మహమ్మారితో పాటు అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా నియంత్రించేందుకు పోలీస్ శాఖ డీజీపీ ఆధ్వర్యంలో పకడ్బందీగా వ్యవహరించడం శుభ పరిణామం అన్నారు. పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది అంకితభావంతో పని చేయడం వల్ల భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలు భేషుగ్గా ఉన్నాయని రాజేందర్రావు డిజిపి, ఇంటిలిజేన్స్ డీజీపీలకు వివరించారు. భూకబ్జాలు, దౌర్జ న్యాలు, దోపిడీలు, నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ అధి కారులు ఉక్కుపాదం మోపడం వల్ల రాష్ట్రంలో సామాన్య ప్రజలు ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నారని రాజేందర్ రావు అన్నారు.

# కోడి పందాలు, జూదాలపై ఉక్కు పాదం మోపిన కల్లూరు ఏసిపి వసుంధర ఐపీఎస్

- పలువురుపై బైండోవర్ కేసులు నమోదు



చర్చ, సత్తుపల్లి:కల్లూరు సబ్ డివిజన్ ఏసీపీ ఐపీఎస్ వసుంధరా యాదవ్ ఆధ్వర్యంలో అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపారు.కల్లూరు సబ్ డివిజన్ పరిధిలో కోడిపందాలు, జూదంపై కఠినమైన, నిరంతర పోలీసు చర్యలను ఆమె పర్యవేక్షించారు. సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని, ఈ నెలలో సత్తుపల్లి పోలీసులు విశ్వసనీయ సమాచారం మరియు చురుకైన క్షేత్రస్థాయి నిఘా ఆధారంగా విస్తృతమైన తనిఖీలు నిర్వహించారు. ఈ ఆపరేషన్ల ఫలితంగా,77 మంది వ్యక్తులను పట్టుకుని బైండోవర్ కేసులు నమోదు చేశారు.సంబంధిత చట్టపరమైన నిబంధనల కింద 17 కేసులు నమోదు చేశారు.
?61,285 నగదు స్వాధీనం చేసుకున్నారు.12 కోళ్లు, 6 పదునైన ఆయుధాలు, 50 మోటార్ సైకిళ్లు, 28 సెల్ ఫోన్లు, పందెం స్లిప్?లు మరియు జూద సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. పలు అక్రమ జూద స్థావరాలను గుర్తించి మూసివేశారు. మెరుగైన నిఘాలో భాగంగా, అనుమానిత ప్రదేశాలను, అటవీ మరియు సరిహద్దు ప్రాంతాలతో సహా, పర్యవేక్షించడానికి డ్రోన్ కెమెరా నిఘా ఉపయోగించారు, ఇది సకాలంలో గుర్తించడానికి మరియు సమర్థవంతమైన చర్యలు తీసుకోవడానికి వీలు కల్పించింది. గ్రామీణ గ్రామాలు, పట్టణ ప్రాంతాలు మరియు అటవీ-సరిహద్దు ప్రాంతాలలో ఈ ఆపరేషన్లు సజావుగా జరిగాయి. ఇది ప్రజా శాంతికి భంగం కలిగించే, చట్టవిరుద్ధమైన సమావేశాలను ప్రోత్సహించే మరియు సామాజిక బలహీనతలను ఉపయోగించుకునే కార్యకలాపాల పట్ల ఉన్న జీరో-టాలరెన్స్ విధానాన్ని ప్రతిబింబిస్తుంది.
స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, ప్రత్యేక బృందాలు మరియు క్షేత్ర సిబ్బంది యొక్క వృత్తి నైపుణ్యం, అప్రమత్తత మరియు అంకితభావాన్ని ఏసీపీ సత్తుపల్లి ప్రశంసించారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే ఏ ఒక్క వ్యక్తిని - నిర్వాహకుడు, పాల్గొనేవారు లేదా సహాయకులను - ఉపేక్షించేది లేదని ఆమె పునరుద్ఘాటించారు. కోడిపందాలు మరియు జూదం శిక్షార్హమైన నేరాలని ప్రజలకు మరోసారి హెచ్చరించడమైనది, పోలీసులు నిరంతరాయంగా ఈ చర్యలను కొనసాగిస్తారు. పౌరులు సమాచారాన్ని పంచుకోవడానికి ప్రోత్సహించబడ్డారు, సమాచారం అందించినవారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. శాంతిభద్రతలను కాపాడటానికి, సామాజిక సామరస్యాన్ని పరిరక్షించడానికి మరియు చట్టబద్ధతను సమర్థించడానికి కల్లూరు సబ్ డివిజన్ పోలీసులు కట్టుబడి ఉన్నారులి.

# కాంగ్రెస్ లో చేరిన 18వ వార్డు ప్రజలు

- హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 18 వ వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరిక





చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- హుజూరాబాద్ పట్టణంలోని 18వ వార్డుకు సంబంధించిన సుమారు 50మంది కాంగ్రెస్ పార్టీ కండువ కప్పుకున్నారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ పార్టీ కండువాలు కప్పి, వారిని సాధారంగా ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీల అమలుతో పాటు రాష్ట్ర అభివృద్ధి చేస్తున్న ందున కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రజల ఆసక్తి చూపుతున్నారని వోడితల ప్రణవ్ అన్నారు. ప్రజా పాలనలో రాష్ట్రం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందన్నారు. రానున్న కాలంలో ప్రజలకు మరింత చేరువగా పరిపాలన ఉంటుంద న్నారుకాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరామని 18 వ వార్డు సభ్యులు తెలిపారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ నియోజక వర్గంలో పలు అభివృద్ధి పనులు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని, ప్రణవ్ వెంట నడుస్తూ అభివృద్ధిలో పాలు పంచుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు సభ్యులు జమాలపూర్ రాణి, జమాల్ పూర్ అనిల్, కందుల సందీప్ జన్ను మార్టిన్, కోయిల్ కార్ సాయిరాం, కోయిలకార్ శ్రీకాంత్, తాళ్లపల్లి నరేష్, నాగరాజు, వెంకట్రాజం, అనిత, సబితా, అనిత, పర్వీన్, విజయ, స్వప్న, శశిరేఖ, రామ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# సెల్ టవర్ నిర్మాణ పనులను ఆపాలి..

- నిర్మాణ పనులు ఆపకపోతే దీక్ష కార్యక్రమం చేపడతామన్న గ్రామస్తులు





చర్చ:వైరా :వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో సెల్ టవర్ పనులు నిలిపివేయాలంటూ గ్రామస్తులు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కూలి పనులు చేసుకుని ఇల్లు గడుపుకునే మేము మా కుటుంబాల ఆరోగ్యాలతో చలగాటాలు ఆడుతున్నారా అంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తు నిరసన తెలిపారు.అనుమతులు లేకుండా గ్రామ సమీపం లో సెల్ కంపెనీ టవర్ ఏర్పాటుకు పనులు చేపడుతోందని, వీటిని నిలుపుదల చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం పనుల వద్ద నిరసన తెలిపారు. సెల్ టవర్ నిర్మించే దగ్గర్లో స్కూలు, మసీదు, వాటర్ ట్యాంకు, పశువులు,మేకల పెంపకం మరియు నివాసాల నడుమ టవర్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ నిర్మాణం వల్ల అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కూలి పనులు చేసి జీవనం సాగిస్తున్న మా ఆరో గ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు స్పందించి టవర్ పనులను నిలుపుదల చేయాలని గ్రామస్తులు కోరారు..

# సీఎంఆర్ లక్ష్యం గడువులోగా పూర్తి చేయాలి

## రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- సీఎంఆర్ లక్ష్యం గడువులోగా పూర్తి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ 2024--25కు సంబంధించి సీఎంఆర్ డెలివరీకి చివరి తేదీ 16-02-2026, రబీ సీజన్ 2024--25కు సంబంధించిన డెలివరీకి చివరి తేదీ 28-02-2026గా నిర్ణయించినట్లు తెలిపారు. సీఎంఆర్ లక్ష్యంపై జిల్లాలోని రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లాలోని రైస్ మిల్లర్లందరూ వారికి కేటాయించిన ధాన్యాన్ని సీఎంఆర్ అందజేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లాలోని మిల్లుల వారిగా ఇచ్చిన లక్ష్యం, వారు పూర్తి చేసిన ఉత్పత్తి వివరాలు వెల్లడించారు. ఇప్పటివరకు సీఎంఆర్ ఇవ్వడంలో వెనుకబడిన మిల్లులను గుర్తించి వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని, ఆయా మిల్లులను తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్లకు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని రైస్ మిల్ యజమానులందరూ సమన్వయంతో ప్రభుత్వం అందించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని వివరించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాష్, డీఎం రజిత, రైస్ మిల్లుల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ ఉద్యోగ కాలమాలిని ఆవిష్కరించిన జిల్లా జడ్జి



చర్చ, కొత్తగూడెం:దివ్యాంగ ఉద్యోగ సంఘం 2026 కాలమానిని జిల్లా జడ్జి పి వసంత్ పాటిల్ మంగళవారం జిల్లా కోర్టు ఆవరణలో ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు ఏదో లోపం ఉన్నప్పటికీ వారు ఎంతో జ్ఞానము, తెలివి, మానసిక, దృఢత్వము కలిగి సమాజంలో ఉన్నత స్థితిలోకి వెళ్తూ అందరితో సమానంగా వారు జీవితాన్ని ముందుకు నడిపిస్తు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపినారు. వైకల్యాన్ని లెక్క చేయకుండా కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగి సమాజానికి ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, దివ్యాంగ ఉద్యోగ సంఘం అధ్యక్షులు మాలోతు జగ్గుదాస్, గౌరవ అధ్యక్షులు రాము, మహిళా ప్రధాన కార్యదర్శి ఉపేంద్రమ్మ, రంజాన్ మియా, నరసింహ, రవికుమార్, బాలకృష్ణ, మేడి. ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జాతర పోస్టర్ ఆవిష్కరించిన వొడితెల ప్రణవ్

- రంగనాయక గుట్టలలో
- సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణ పనులు, జాతర కమిటీ సభ్యులతో కలిసి పోస్టర్ ను ఆవిష్కరించిన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్
- జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యానికి ప్రత్యేక ఏర్పాట్లు
- ప్రభుత్వపరంగా అన్ని రకాల వసతులు కల్పిస్తాం



చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- ఈనెల 28 నుంచి జరగనున్న సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా హుజరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ పట్టణంలోనిరంగనాయక గుట్టలోని సమ్మక్క సారలమ్మ గద్దెలను సందర్శించారు. సమ్మక్క సారలమ్మ జాతర పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమ్మక్క సారలమ్మ కమిటీ సభ్యులకు కండువాలు కప్పి పనులు ప్రారంభించారు. అనంతరం గద్దెల వద్ద సమ్మక్క సారలమ్మకు బంగారం చెల్లించి మొక్కులు అప్పజెప్పారు.సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని ప్రణవ్ తెలిపారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కమిటీ సభ్యులకు సూచించారు.

## జాతీయ ఓటర్ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి
# జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- ఈనెల 25న నిర్వహించనున్న జాతీయ ఓటర్ దినోత్సవం విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకల నిర్వహణపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో సమావేశం నిర్వహించారు.జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని బూత్ స్థాయి పోలింగ్ అధికారులు నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీ, వృద్ధ ఓటర్లకు సన్మానం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. గ్రామ, వార్డు స్థాయిలో ఓటరు ప్రతిజ్ఞ చేయాలని అన్నారు. 25న కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించే జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఓటు హక్కు, ఓటు ప్రాధాన్యత, ఆవశ్యకతపై తదితర అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన వంటి పోటీలను నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్, ఆర్డీవోలు, అధికారులు పాల్గొన్నారు.

## అరైవ్ అలైవ్ రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

- సీఐ తుమ్మలపల్లి శ్రీహరి





చర్చ, సత్తుపల్లి:'అరైవ్ అలైవ్' అనేది కేవలం ఒక నినాదంగా పరిమితం కాకుండా, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో ఒక ఉద్యమంలా ముందుకు సాగాలని ఈ రోజు లారీ యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన రోడ్డు సేఫ్టీ కార్యక్రమంలో సత్తుపల్లి ఇన్స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి అన్నారు.అరైవ్ అలైవ్



కార్యక్రమం లో భాగంగా ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరాలన్న ఆశ వారి కుటుంబ సభ్యుల్లో ఉంటుందని, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం జరిగితే, ఆ కుటుంబాల బాధను ఎవరూ తీర్చలేరని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరగవని, మన నిర్లక్ష్యం, అతివేగం వల్లే ఎక్కువగా జరుగుతాయని తెలిపారు. ప్రధానంగామద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక కుటుంబాలు తమ ప్రధాన ఆదారాన్ని కోల్పోయి వీధిన పడుతున్నాయని, ఆటో డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చే బాధ్యతను గుర్తుంచుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్ వినియోగం, అతివేగం, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. మీ కోసం మీ కుటుంబ సభ్యులు ఇంటివద్ద ఎదురు చూస్తున్నారు అనే విషయాన్ని గుర్తుంచుకొని జాగ్రత్తగా ప్రయాణాలు చేయండి ప్రజలకు సందేశం ఇచ్చారు. ఈ అవగాహన కార్యక్రమాలు సత్తుపల్లి పరిధిలోని రద్దీ ప్రదేశాలలో ప్రధాన కూడళ్లలో అన్ని పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్

- కళ్లున్న కబోదిలు బిఆర్ఎస్ బీజేపీ నాయకులు
- కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నా అభివృద్ధి జరుగుతలేదని అంటున్నారు
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి





చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-నగరంలో పలు అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఏరేకుర్తి 20 వ డివిజన్ లో 10 లక్షలతో యుజిడి పైపు లైన్ మరియు రోడ్డు ఫార్మేషన్ పనులను ఆయన ప్రారంభించారు. శాషామహల 37 డివిజన్ లో 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నా బిఆర్ఎస్,బీజేపీ నాయకులకు కనిపించలేదని కళ్ళున్న కబోదిల్లా మాట్లాడుతున్నారని నరేందర్ రెడ్డి విమర్శించారు. రాబోయే రోజుల్లో ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే విధంగా ముందుకు సాగుతామని అన్నారు.

# అవగాహన, రోడ్డు భద్రత నిబంధనల పాటించుటతోనే రోడ్డు ప్రమాదాలకు చెక్: కరీంనగర్ సీపీ గౌష్ ఆలం

- జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా 'అరైవ్ అలైవ్' అవగాహనా సదస్సు
- గత ఏడాది కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల వల్ల 200 మంది మృతి: ఆందోళన వ్యక్తం చేసిన సీపీ











చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- రోడ్డు ప్రమాదాల నివారణ కేవలం పోలీసుల చర్యలతోనే సాధ్యం కాదని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి, వాటిని బాధ్యతాయుతంగా పాటించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అన్నారు.జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక పద్మనాయక కల్యాణ మండపంలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన 'అరైవ్ - అలైవ్' అవగాహనా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీపీ ప్రసంగిస్తూ కీలక అంశాలను వెల్లడించారు.

ప్రధానాంశాలు:

ప్రాణనష్టానికి మానవ తప్పిదాలే కారణం: గత ఏడాది కమిషనరేట్ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల వల్ల 200 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని సీపీ అన్నారు. ఇందులో ఎక్కువ శాతం ప్రమాదాలు సీట్ బెల్టు ధరించకపోవడం, హెల్మెట్ లేకపోవడం, అతివేగం మరియు మద్యం సేవించి వాహనం నడపడం వంటి మానవ తప్పిదాల వల్లే జరిగాయని తెలిపారు.

85 శాతం బాధితులు పురుషులే: ప్రమాదాల్లో మరణించిన వారిలో 85 శాతం మంది పురుషులు ఉండటం గమనార్హమని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులే ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బ్లాక్ స్పాట్లపై ప్రత్యేక నిఘా: కరీంనగర్ నుండి హైదరాబాద్, వరంగల్, జగిత్యాల, సిరిసిల్ల మరియు చొప్పదండి వెళ్లే ప్రధాన రహదారుల్లో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్న 'బ్లాక్ స్పాట్లను' గుర్తించామని సీపీ తెలిపారు. అక్కడ ప్రత్యేక నిఘాతో పాటు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.డిఫెన్సివ్ డ్రైవింగ్ అలవరచుకోవాలి: రాష్ట్ర డీజీపీ ప్రారంభించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని.. పరిసరాలను గమనిస్తూ వాహనం నడిపే 'డిఫెన్సివ్ డ్రైవింగ్' పద్ధతిని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సీపీ తన విద్యార్థి దశలో ఎదుర్కొన్న అనుభవాలను ఉదాహరణగా చెబుతూ రోడ్డు భద్రత ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేకాకుండా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరితో రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి, ఏసీపీలు వెంకటస్వామి, యాదగిరి స్వామి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వీరా స్వామి, డాక్టర్ సాయిదీప్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ నీలం సంపత్, ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి మరియు వివిధ కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తైక్వాండో తో బాలికలకు ఆత్మరక్షణ..

- అబ్బురపరిచిన బాలికల విన్యాసాలు..
- సుద్దాలలో బెల్ట్, సర్టిఫికెట్ల ప్రధానోత్సవం..
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్..

చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- మహిళలు బాలికలకు పై జరుగుతున్న అఘాత్యాల బారి నుండి కాపాడుకునేందుకు రక్షణగా తైక్వాండో దోహదపడుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. మంగళవారం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని శ్రీ రుషి వాణి విద్యానికేతన్ పాఠశాలలో సన్ రైజ్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 50 మంది విద్యార్థులకు బెల్ట్ ప్రధాన మహోత్సవానికి ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాలికలు ఆత్మరక్షణ కోసమని తల్లిదండ్రులు తైక్వాండో నేర్పించడం శుభ పరిణామం అన్నారు. గతంలో మాదిరిగా కాకుండా మహిళలు, బాలికలు అన్ని రంగాల్లో రాణించేందుకు ఉత్సాహం చూపుతున్నారన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో బాలికలకు ఉచిత మార్షల్ ఆర్ట్ విద్యను నేర్పించేందుకు పథకాన్ని నిర్వహించడం సంతోషకరమన్నారు.



గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడం కొరకు సీఎం కప్ ద్వారా 40 ఆటలను రాష్ట్రవ్యాప్తంగా ఆడించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. బాలికలు చేసిన విన్యాసాలు అబ్బురపరిచాయని, మరింతగా తైక్వాండోలో ఉన్నత స్థాయికి ఎదిగి ఒలంపిక్స్ లో మెడల్స్ రసాధించాలని ఆకాంక్షించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి బాలికల్లో ఆత్మస్థైర్యం నింపుతున్న నిర్వాహకులను అభినందించారు. అనంతరం విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు.

అబ్బురపరిచిన విన్యాసాలు..

తైక్వాండో బెల్ట ప్రధానోత్సవం సందర్భంగా బాలికలు చేసిన విన్యాసాలు చూపరులను అబ్బురపరిచాయి. బాలికలు తలపై గొంతుపై నడుముపై లైట్ ట్యూబ్స్ తో పగలగొట్టడం, పొట్టపై బండరాలను సుత్తితో పగలగొట్టడం, నిప్పుతో ఉన్న రైల్స్ ను చేతితో పగలగొట్టడం, రెండు కర్రలను తిప్పడం, నాంచాక తిప్పడం లాంటి విన్యాసాలు అతిధులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంటెల్లి నాగరాజు, తైక్వాండో రాష్ట్ర అసోసియేషన్ కోశాధికారి గండె సంతోష్, పాఠశాల కరస్పాండెంట్ స్వామి దాస్, ఏఎంసి చైర్మన్ ఎల్లయ్య, సన్ రైజ్ తైక్వాండో కోచ్ మంగళగిరి శ్రీనివాస్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నీరెడ్డి సంజీవ్, నాయకులు ఎర్రవెల్లి నాగరాజు కచ్చకాయల బాలరాజు, రమేష్,వార్డు సభ్యులు, కుంపు అసిస్టెంట్ గ్రాండ్ మాస్టర్ నేరెళ్ల శ్రీధర్ గౌడ్, తైక్వాండో కోచ్ లు విజయసింహాచారి, సంతోష్, నాయకులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో ఘనంగా రాజ్యాంగ అవగాహన సదస్సు




చర్చ, పాల్వంచ: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో ఐ హెచ్ ఆర్ ఎ పాల్వంచ మండల ప్రెసిడెంట్ గుంట్రు వేణు ఆధ్వర్యంలో రాజ్యాంగ అవగాహన సదస్సు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేట్ జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ మరెల్లి విజయ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగం అని రాజ్యాంగం ప్రతి పౌరునికి స్వేచ్ఛ సమానత్వం సమ న్యాయం కల్పిస్తుందని వివరించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన మౌలిక హక్కులు బాధ్యతలు విద్యార్థులు తప్పనిసరిగా తెలుసుకోవాలని సూచించారు. రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు పాఠశాల స్థాయి (7--10 తరగతులు)సింపుల్ ఎ ఇంటరాక్టివ్గా

కథల రూపంలో రాజ్యాంగం అంబేద్కర్ జీవితం,

- స్వాతంత్ర్య పోరాటం
- కార్టూన్లు, పోస్టర్లు, వీడియో క్లిప్స్
- "నా హక్కు -- నా బాధ్యత" కార్యకలాపాలు
- మాక్ అసెంబ్లీ / మాక్ కోర్ట్ నిర్వహణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మరియు స్కూల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించగా . విద్యార్థులు చిన్న వయసు నుండే రాజ్యాంగ పట్ల అవగాహన కలిగి ఉంటే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. ప్రతి పాఠశాలలో వారానికి ఒక్కరోజైనా భారత రాజ్యాంగాన్ని హక్కులను ముఖ్యమైన ఆర్టికల్స్ ను తరగతులు తెలియజేస్తే బాగుంటుందని తెలియజేశారు ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల రెస్పాండెంట్ జె భాస్కరరావు ప్రిన్సిపాల్ జె శ్రీనివాస్ రెడ్డి పాఠశాల సిబ్బంది పాత్రికేయులు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లా జడ్జి పాటిల్ వసంత్ చేతుల మీదుగా సిపిఎస్ యూనియన్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

చర్చ, కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్జి వసంత్ పాటిల్ చేతుల మీదుగా సిపిఎస్ యూనియన్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు ఏఓ జె కిరణ్ కుమార్, జ్యుడీషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామిశెట్టి రమేష్, దీకొండ రవికుమార్ లగడపాటి సురేష్, శ్రీరంగం రామకృష్ణ, మీనా కుమారి, ఉష, సుశీల, కరుణాకర్ కిషోర్, మరియు జ్యుడీషియల్ సిబ్బంది పాటు పాత్రికేయులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెసిడెంట్ తుక్కాని శ్రీనివాసరెడ్డి , రాజశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మజ్జర్ అహ్మద్ జిల్లా కార్యదర్శి, బండి వెంకటేశ్వర్లు గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ప్రతినిధి.. బాలస్వామి , దేవరాం మరియు నరసింహా రావు లు పాల్గొన్నారు మరియుబాధ్యులు సమక్షంలో గౌరవనీయులైన జిల్లా జడ్జి చేతుల మీదుగా మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాత్రికేయులు 2026 టేబుల్ క్యాలెండర్



ఆవిష్కరింపబడింది. ఈ కార్యక్రమంలో సీపీఎస్ యూనియన్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, సీపీఎస్ రద్దు అయి మనం అందరం కూడా ఓపీఎస్ ఎంప్లాయిస్ గా మార్చబడే వరకు పోరాటం చేయాలి అని పిలుపునిచ్చారు.

# కేసీఆర్ సైనికులం మేం భయపడం: వేముల ప్రశాంత్ రెడ్డి

హైదరాబాద్ సింగరేణి బొగ్గు గనుల కాంట్రాక్టుల్లో జరిగిన స్కామ్?ను బయటపెట్టినందుకే హరీశ్?రావుకు సిట్ నోటీసులు ఇచ్చారని మాజీ మంత్రి, సీనియర్ నాయకులు వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. రెండేళ్ల నుంచి మంత్రులు అనేక కుంభకోణాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఆ కుంభకోణాలను ఎప్పటికప్పుడు బయటపెడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో వేముల ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు క్లీన్ చిట్ ఇచ్చిన హరీశ్‌రావుపై కావాలనే నోటీసులు ఇచ్చారని తెలిపారు.

అసెంబ్లీ వేదికగా, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ కుంభకోణాలను బయటపెడుతుంటే మాపై కేసులు పెడుతున్నారని అన్నారు. కాళేశ్వరం, ఫార్ములా ఈ కార్ రేస్, విద్యుత్ కేసు పేరుతో విచారణకు పిలిచి వేధిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చచినా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.రాష్ట్రంలో దండుపాళ్యం ముఠా



ప్రభుత్వాన్ని నడిపిస్తుందని వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. దండుపాళ్యం బ్యాచ్?కు నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. ఈ బ్యాచ్?లో మంత్రులు కూడా ఉన్నారని అన్నారు. సివిల్ సప్లయిలో పెద్ద ఎత్తున అవినీతి జరిగింది.. సమ్మక్క సారలమ్మ టెండర్ల విషయంలో మంత్రుల మధ్య కొట్లాట జరిగిందని తెలిపారు. పారిశ్రామిక భూములను రేవంత్ రెడ్డి తన బంధువులకు అప్పగిస్తున్నారని ఆరోపించారు. హ్యామ్ రోడ్ల పేరిట కుంభకోణం జరగబోతుందని అన్నారు. రూ.1600 కోట్ల విలువైన బొగ్గు గనుల కాంట్రాక్ట్ విషయంలోనే ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య గొడవ వచ్చిందని తెలిపారు.రోజుకొక కుంభకోణంతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డిపై వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ కుంభకోణాలపై కూడా సిట్ వేయాలని డిమాండ్ చేశారు. టీవీ సీరియల్?లా రోజుకో కేసు పేరుతో డ్రామా నడిపిస్తున్నారని అన్నారు. అవినీతిపై ప్రశ్నిస్తుంటే మాపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. ఎంత డైవర్షన్ పాలిటిక్స్ చేసినా రేవంత్ రెడ్డి అవినీతిని బయటపెడుతూనే ఉంటామన్నారు. ప్రజల కోసం జైలుకెళ్లిన వ్యక్తి హరీశ్‌రావు అని తెలిపారు. మేం కేసీఆర్ సైనికులం.. ఇలాంటి బెదిరింపులకు భయపడమని స్పష్టం చేశారు. హరీశ్?రావు వెంట యావత్ తెలంగాణ సమాజం ఉందన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి కేసులు కొత్త కాదు: వద్దిరాజు రవిచంద్ర



**హైదరాబాద్:** బీఆర్ఎస్ పార్టీకి కేసులు కొత్త కాదని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేటీఆర్, హరీశ్?రావు అనేక సార్లు జైలుకెళ్లారని తెలిపారు. ఎన్నిసార్లు కేసులు పెట్టినా సరే కాంగ్రెస్ వైఫల్యాలను నిలదీస్తూనే ఉంటారని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. రెండేళ్లుగా రాష్ట్రంలో ఏం జరుగుతుందో ప్రజలు చూస్తున్నారని తెలిపారు. సీరియల్ మాదిరిగా రోజుకో కేసు పేరుతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని విమర్శించారు. హరీశ్?రావు బొగ్గు స్కాం బయటపెడితే.. రాత్రిలోపే నోటీసులు ఇచ్చారని మండిపడ్డారు. ఎన్ని కేసులు పెట్టినా మమ్మల్ని ఇబ్బంది పెట్టలేరని స్పష్టం చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును ఎంత వేధిస్తే.. తెలంగాణ సమాజం అంత ఉవ్వెత్తున ఎగిసిపడుతుందని హెచ్చరించారు.సింగరేణి బొగ్గు స్కాంపై విచారణ జరిపించాలని వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో డిమాండ్ చేస్తానని వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసిందని వద్దిరాజు రవిచంద్ర ఆరోపించారు. కాంగ్రెస్ మోసాలను ప్రజలు అర్థం చేసుకున్నారు కాబట్టే పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో విజయం సాధించామన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే రిపీట్ కాబోతుంది.. అందుకే మాపై అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు.

# మేడారంలో ముందస్తు మొక్కులు

**- భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు**

**- రద్దీగా మారిన వనదేవతల గద్దెలు**

**తాడ్వాయి(ములుగు):** ములు గు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో వనదేవతలు సమ్మక్క- సారలమ్మలకు భక్తుల మొక్కులు జోరుగా కొనసాగుతున్నాయి. సోమ వారం కూడా భారీ సంఖ్యలో తరలివచ్చారు. మహాజాతరకు ముందుగానే మేడారం వస్తున్న భక్తులు తల్లుల గద్దెలకు నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించి యాట మొక్కులు చెల్లిం చారు. ముందుగా జంపన్నవాగులో పుణ్యస్నా నాలు ఆచరించి కల్యాణ కట్టల్లో తలనీలాలు సమర్పించుకున్నారు. శివసత్తు పూనకాలతో వనదేవతలకు జేజేలు పలుకుతూ గద్దెల వద్ద కు చేరుకున్నారు. తల్లులను తాకి ఒడిబియ్యం పోసి పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, చీరలు, కొబ్బరికాయలు, సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. తల్లి చల్లంగా చూడాలని వేడుకున్నారు. సోమవారం సుమారు లక్ష మందికి పైగా భక్తులు సోమవారం అమ్మవా ర్లను దర్శించుకున్నారని దేవాదాయ, పోలీసు శాఖల



అధికారులు అంచానాలు వేశారు.ఎత్తు నాణాలు సమర్పణ. మేడారం వనదేవతలకు ఓ భక్తురాలు ఎత్తు నాణాలు సమర్పించి వినూత్నంగా మొక్కును సమర్పించుకున్నారు. సమ్మక్క-సారల మ్మలకు భక్తులు ఎత్తు బంగారం (బెల్లం) సమర్పించ డం సహజం. మొదటిసారిగా ఖమ్మం పట్టణా నికి చెందిన భాగ్య అనే యువతి మొక్కులో భాగంగా ఎత్తు నాణాలు సుమారు రూ.లక్షా 50వేలు సమర్పించారు. ఆ మొత్తాన్ని అధి, కారు లు భక్తులతో హుండీలలో వేయించారు.టీజీ క్వెస్ట్ పేరుతో అభివృద్ధి చేసిన ఏఐ ఎనేబుల్డ్ డ్రోన్ పోలీసింగ్ సిస్టమ్‌ను మేడా రం మహాజాతరలో మొదటిసారి వినియోగించనున్నారు. ఈ డ్రోన్లు జన సమూహం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా పర్యవేక్ష ణలో కీలక పాత్ర పోషిస్తాయి. 'మేడారం 2.0'గా పిలుచుకునే ఈ వ్యవస్థలో నెక్స్ట్ జనరేషన్ ఏఐ ఎనలిటిక్స్, డ్రోన్ ఆధారిత సర్వేలైన్స్‌లను ఇంటి గ్రేట్ చేశారు. ఇవి జన సమూహంలో ఆకస్మిక రద్దీ, స్టాంపెడ్ ప్రమాదాలను, ట్రాఫిక్‌జామ్‌లను, మిస్సింగ్‌పర్సన్స్ వంటి సమస్యలను గుర్తించి అలర్ట్ చేస్తాయి.జంపన్నవాగులో రెస్క్యూ టీమ్.మేడారం వనదేవతలు సమ్మక్క- సారలమ్మలను దర్శిం చుకోవడానికి తరలివచ్చే భక్తులు జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించే సమయంలో ప్రమాద స్థలాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రెస్క్యూ సిబ్బందిని అధికారులు భద్రత కోసం నియమించారు. ఈ క్రమ ంలో వాగులో ట్యూబ్? పడవతో వారు విధులు నిర్వహించారు.

# ప్రతి రైతూ సేంద్రియ పద్ధతిలో పంటలు సాగు చేయాలి



**ఖమ్మం జిల్లా, 20:** నేలకొండపల్లిలో సిద్దార్థ యోగ విద్యాలయంలో సేంద్రియ వ్యవసాయంపై రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు సీపీఐ (జా×) జాతీయ కార్యదర్శి కె.నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో రసా యన ఎరువులు, పురుగుల మందులు అధికంగా వాడటం వల్ల నేల విషతుల్యమవుతోం దన్నారు. దీని వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని చెప్పారు. ప్రతి రైతూ గతంలో మాదిరిగా సేంద్రియ సాగు వైపు దృష్టి సారించాలని చెప్పారు.దేశం?లో అత్యంత సారవంతమైన భూములు ఉన్నాయని నారాయణ అన్నారు. ఇక్కడ చదువుకున్న యువత ఇతర దేశాలకు వెళ్లి పనిచేస్తున్నారని చెప్పారు. ఇక్కడ మనకు అన్నీ ఉన్నాయని, కానీ ఇంకా కరువులోనే బతుకుతున్నామని తెలిపారు. విత్తనాలు, ఎరువు కంపెనీలు బడా బాబులవే అని.. అవి కొనడం వల్ల కార్పొరేట్ కంపెనీలు లాభప డుతున్నాయని చెప్పారు. చిన్న జీయర్ స్వామి సమాజం బాగుండాలని ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఊపిరి ఉన్నంత వరకు కమ్యూనిస్టు పార్టీలోనే పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ బీఆర్ఎస్, కాంగ్రెస్‌పై ఎంపీ లక్ష్మణ్ విమర్శలు

**న్యూఢిల్లీ, జనవరి 20:** ఫోన్ ట్యాపింగ్‌పై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ స్పందించారు. ఫోన్ ట్యాపింగ్ అయిందని తెలంగాణ మొత్తం కోడై కూస్తోందని ఎంపీ అన్నారు. మంగళవారం ఆయన మీడి యాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కవిత కుటుంబ సభ్యుల ఫోన్లు ట్యాప్ అయ్యాయని.. ఈ విషయమై కవితే స్వయంగా చెప్పారన్నారు. ముందు.. కవిత మాటలకు బీఆర్?ఎస్ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్?కు పాల్పడుతోందని అనుమానాలు వ్యక్తం చేశారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై ప్రజలకు విశ్వాసం లేదన్నారు ఎంపీ లక్ష్మణ్. వారి అంతర్గత కలహాలతో ఆయా నాయకుల ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నారని ప్రజలు భావిస్తున్నారని వ్యాఖ్యానించారు. దర్యాప్తులతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శిం చారు. ప్రజల దృష్టి మళ్లించేందుకే ఎత్తులకు పైఎత్తులు వేస్తున్నారన్నారు. ఫోన్



ట్యాపింగ్ వెనుక ఉన్న దోషులు, బాధ్యులు ఎవరో నిర్ధారిం చకుండా రెండేళ్లు పూర్తి చేశారంటూ ఎద్దేవా చేశారు.బీఆర్ఎస్.. కలహాలతో ముక్కలైపో యిందని, ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారని లక్ష్మణ్ అన్నారు. కవిత ఆరోపణలపై బీఆర్ఎస్ నేతలు ఎందుకు మాట్లాడడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కోల్ బ్లాక్‌పై న్యాయపోరాటం కూడా చేసే అవకాశముందని చెప్పారు. బీఆరచవతీచస్ తిన్న మొత్తాన్ని కక్కిస్తామని రేవంత్ రెడ్డి అన్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విషయాల్లోనూ పూర్తి దర్యాప్తు చేయాలని ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు.


# బీఆర్ఎస్ గద్దెలు కూల్చితే యుద్ధమే



**వరంగల్:** ఖమ్మంలో జరిగిన సీపీఐ బహిరంగ సభలో సీఎం రేవంత్?రెడ బీఆర్ఎస్ గద్దెలను కూల్చివేయాలని చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. బీఆర్ఎస్ దిమ్మలను ముట్టుకుంటే రేవంత్‌రెడ్డి సంగతి తేలుస్తామని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హెచ్చరిం చారు. సోమవారం వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్?సింగ్?ను కలిసి బీఆర్ఎస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్?రెడ్డిపై ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. 60 ఏళ్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ పార్టీ అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో ప్రజలు గులాబీ జెండాతో ఉద్యమాలు చేస్తుంటే సమైక్య ఆంధ్ర పార్టీలో ఉన్న రేవంత్‌రెడ్డి తుపాకులతో బెదిరింపులకు పాల్పడినట్లు గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ జెండాలను ముట్టుకుంటే మానుకోట రాళ్లతో కాంగ్రెస్ నాయ కులకు బుద్ధి చెబుతామని హెచ్చరించారు.మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ... ఎవరి జెండాలు ఎవరి ఎజెండాలు వారికే ఉంటాయని ఒక పార్టీ జెండా కూల్చివేస్తే ఏం జరుగుతుందో తెలియని అజ్ఞాని రేవంత్?రెడ్డి అని దుయ్యబట్టారు. వచ్చే మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి, రేవంత్‌రెడ్డికి ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగుర్ల వెంకటేశ్వర్లు, పులి రజినీకాంత్, కె. సదాంత్ తక్కళ్లపెల్లి వినీల్‌రావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో రూ.4 వేల కోట్ల భూమి మాదే తెలంగాణకు ఏ హక్కు లేదు

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో ఉన్న దాదాపు రూ. 4వేల కోట్లకు పైగా విలువైన 42.03 ఎకరాల భూమిపై వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ భూమి కర్నూలు జిల్లాలోని బాలసాయిబాబా సెంట్రల్ ట్రస్ట్‌కు చెందినదని.. దీనిపై తెలంగాణాకు ఎలాంటి హక్కు లేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాదిస్తోంది. ఈ మేరకు తెలంగాణ హైకోర్టుకు నివేదించింది. బాలసాయిబాబా ట్రస్ట్ ఏపీ దేవాదాయ శాఖ కింద రిజిస్టర్ అయిందని.. ఆ సంస్థకు చెందిన భూముల నిర్వహణ ఏపీ పరిధిలోనే ఉంటుందని పేర్కొంది.కర్నూలులోని బాలసాయిబాబా ట్రస్ట్‌కు చెందిన 42.03 ఎకరాలను.. భూపతి ఎస్టేట్స్ అనే సంస్థకు అప్పగించడాన్ని సవాలు చేస్తూ.. 2024లో తమ్మనబోయిన సంతోష్ కుమార్ అనే వ్యక్తితో పాటు మరి కొంతమంది తెలంగాణ హైకోర్టులో 20పైగా పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై 2025 డిసెంబర్ 16న విచారణ చేపట్టిన చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జీఎమ్ మొహియుద్దీన్?ల ధర్మాసనం.. ఈ విషయంలో కౌంటర్ దాఖలు చేయాలని ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలను ఆదేశించింది. దీంతో సోమవారం (జనవరి 19) ఏపీ కౌంటర్ దాఖలు చేసింది.ఆ అధికారం తెలంగాణకు లేదు..2005లో అప్పటి ఏపీ ప్రభుత్వం అర్బన్



ల్యాండ్ సీలింగ్ చట్టం కింద.. ఈ భూమిని బాలసాయిబాబా ట్రస్ట్‌కు అప్పగించిందని ఆంధ్రప్రదేశ్ తెలిపింది. 2018లో బాలసాయిబాబా చనిపోయిన తర్వాత.. ఆ భూమి ఏపీ దేవాదాయ శాఖ పరిధి కిందకు వచ్చిందని కౌంటర్ అఫిడవిట్?లో పేర్కొంది. అప్పటి నుంచి ఏపీ ఆ భూమిని నిర్వహిస్తోందని చెప్పింది. అయితే తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆ భూములను ప్రైవేటు సంస్థ అయిన భూపతి ఎస్టేట్స్ తెలంగాణ ప్రభుత్వం అప్పగించిందని ఏపీ ఆరోపించింది.2023లో తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ రికార్డుల్లో ట్రస్ట్ పేరుకు బదులు భూపతి ఎస్టేట్స్ అని చేర్చిందని హైకోర్టుకు ఏపీ ప్రభుత్వం చెప్పింది. అలా చేర్చే అధికారం తెలంగాణ ప్రభుత్వానికి లేదని వాదించింది. ట్రస్ట్ తెలంగాణ దేవాదాయ చట్టం కింద రిజిస్టర్ కాలేదని, ఏపీలో రిజిస్టర్ అయిందని.. అందుకే ఆ ట్రస్ట్ భూముల నిర్వహణ ఏపీ పరిధిలోకే వస్తుందని కౌంటర్లో పేర్కొంది.కాగా, ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఇంకా కౌంటర్ దాఖలు చేయలేదు. కౌంటర్ ఫైల్ చేయకపోతే ఒక్కో పిటిషన్?కు రూ. 5 వేల చొప్పున తెలంగాణ లీగల్ సర్వీస్ అథారిటీకి జరిమానా చెల్లించాలని చెప్పి కోర్టు ఆఖరు అవకాశం ఇచ్చినా.. ప్రభుత్వం దాఖలు చేయలేదు. ఏపీ మాత్రం, ల్యాండ్ సీలింగ్ చట్టం ప్రకారం ట్రస్ట్ భూమిని.. ప్రైవేటు వ్యక్తులకు ట్రాన్స్‌ఫర్ చేసే హక్కు తెలంగాణకు లేదని వాదించింది. తెలంగాణ ఇచ్చిన ఆదేశాల్లో కూడా ఇదే విషయం స్పష్టంగా ఉందని పేర్కొంది. హైకోర్టు అనుమతి లేకుండా దేవదాయశాఖ పరిధిలో ఉన్న భూములను క్రమబద్ధీకరించరాదని పేర్కొంది.


# గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం



**యాదగిరిగుట్ట, జనవరి 20 :** గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ రోడ్లు, విద్యుత్, తాగునీరు, విద్య వంటి మౌలిక సదుపాయాలను విస్తృతంగా కల్పిస్తుందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యతో కలిసి ఆయన శ్రీకారం చుట్టారు. సైదాపూర్ గ్రామంలో రెండు అంగన్‌వాడీ భవనాలను ప్రారంభించారు, అలాగే నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి విద్యుత్ సరఫరా ప్రధాన ఆధారమన్నారు. నూతన సబ్ స్టేషన్ ప్రారంభంతో రైతులకు నిరంతర విద్యుత్ అందుబాటులోకి రానుందని, వ్యవసాయ మోటార్లకు లో వోల్టేజీ సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. అలాగే గృహాలు, చిన్న పరిశ్రమలు, వాణిజ్య కార్యకలాపాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా కానున్న?ట్లు వెల్ల?డించారు. ముఖ్యంగా రైతుల సంక్షేమం దృష్ట్యా విద్యుత్ రంగంలో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ సబ్ స్టేషన్లు, లైన్ల బలోపేతం చేపడుతున్న?ట్లు మంత్రి తెలిపారు.

# ఆధారాలు బయటపెట్టండి కేటీఆర్‌కు బల్మూరి వెంకట్ సవాల్

**హైదరాబాద్, జనవరి 20:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లా డుతూ. తెలంగాణ కోసం హరీశ్ రావు అవయవాలు దానం చేసినట్లు. బామ్మర్ది పోయి బావను పరామర్శిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో అత్యధికంగా కేసులు పెట్టి తనను ఇబ్బందులకు గురిచేశారని గుర్తుచేశారు. 'గాంధీ భవన్ లోపలికి వచ్చి అర్ధరాత్రి నన్ను అరెస్ట్ చేశారు. నా కుటుంబ సభ్యులు సహా మా వాచ్‌మెన్ ఫోన్ కూడా ట్యాప్ చేశారు. రేవంత్ రెడ్డిపై డ్రోన్ కేసు పెట్టి 14 రోజులు జైల్లో పెట్టలేదా? గత ప్రభుత్వంలో ఎథికల్ హ్యాకర్‌ను ట్రైనింగ్ కోసం బయటి దేశాలకు పంపారా లేదా. నేను ఎక్కడికైనా వచ్చి ప్రమాణం చేస్తా, మీరూ వచ్చి ప్రమాణం చేస్తారా?' అని ఎమ్మెల్సీ వెంకట్



సవాల్ విసిరారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ చేసిన ఆరోపణలకు బల్మూరి కౌంటర్ ఇస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తంలో స్కామ్‌లే అని కేటీఆర్ అంటున్నారని.. ఆధారాలు ంటే బయటపెట్టాలని ఛాలెంజ్ చేశారు. కల్వకుంట్ల కుటుంబ గూడుపుఠానీలో కవిత భాగస్వామి అని.. అందుకే ఆమెను బయటకు పంపారన్నారు. కేటీఆర్ పదే పదే సృజన్ రెడ్డి అని ఆరోపణలు చేస్తున్నారని..ఆయన చెప్తున్న సృజన్ రెడ్డి.. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అల్లుడేనని బల్మూరి వివరించారు.ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి వెంకట్ మాట్లాడుతూ. చక్రధర్ గౌడ్ వేసిన కేసును సుప్రీంకోర్టు కొట్టేసి ందని. ఫోన్ ట్యాపింగ్ కేసుకు దానికి సంబంధం లేదన్నారు. ఏ విచారణకైనా తాము సిద్ధంగా ఉన్నామన్నారు. 'లోపల జరుగుతున్న విచారణ మీకు ఎలా తెలుసు ఎవరైనా కోవర్ట్?లు ఉన్నారా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు ఎమ్మెల్సీ బల్మూరి.

# టీడీపీ నేతల ఫైర్ దందాలు, దౌర్జన్యాలు వేణురెడ్డికే చెల్లు

**హిందూపురం(అనంతపురం):** హిందూపురం నియోజకవర్గంలో దందాలు, దౌర్జన్యాలు చేయడం వైసీపీ నాయకుడు వేణురెడ్డికే చెల్లుతుందని గతంలో నియోజకవర్గ పరిధిలో చూశారంటూ టీడీపీ( నాయకులు ఆరోపించారు. వైసీపీ పురం ఇన్‌చార్జి దీపిక భర్త వేణురెడ్డి మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే, వ్యక్తిగత కార్యదర్శులు టీడీపీ నాయకులపై ఆరోపణలు చేశారు. సూగూరు చెరువుకు గండి కొట్టారన్నారు. దీనిపై తెలుగుదేశం పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి వేణురెడ్డి మాటలను ఖండించారు.సూగూరు చెరువుకు గండికొట్టలేదని సూరప్పకుంటకు నీరు రావాలంటే మరువపక్కన కాలువ తీశారని అది అధికారుల సమక్షంలో జరిగిందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ హయాంలో ఒక్క చెరువుకు చుక్కనీరు ఇవ్వని ఆ పార్టీ నాయకులు ఇలా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. దీపిక ఇన్?చార్జి అయిన తరువాత వేణురెడ్డి పెన్నానదిని లూటీ చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. వంద టిప్పర్లు పెట్టి ఇసుకను కర్ణాటకకు తరలించింది ఎవరని నిలదీశారు.స్త్రఎమ్మెల్యేకాని, ఆయన వ్యక్తిగత కార్యదర్శులు కాని ఎక్కడైనా అవినీతికి పాల్పడుతున్నట్లు నిరూపిస్తే రాజకీయంగా దూరంగా ఉంటామని టీడీపీ నాయకులు అన్నారు. లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్, టీడీపీ పట్టణాధ్యక్షుడు వెంకటేశ్?, నాయకులు, జిల్లా అధ్యక్షులు కొల్లకుంట శివశంకర్, మోదాశివ తదితరులు పాల్గొన్నారు.

# రికార్డ్ స్థాయి ఆదాయం చరిత్ర సృష్టించిన ఏపీఎస్ఆర్టీసీ



**అమరావతి, జనవరి 20:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఏపీఎస్ఆర్టీసీ) ఆదాయంలో రికార్డ్ సృష్టించింది. జనవరి 19న ఒక్క రోజులోనే రూ.27.68 కోట్ల ఆదాయం సాధించింది. ఆర్టీసీ చరిత్రలోనే అత్యధిక రోజువారీ ఆదాయ రికార్డ్‌ను నెలకొల్పింది. జనవరి 19న ఆర్టీసీ బస్సుల్లో అత్యధికంగా 50.6 లక్షల మంది ప్రయాణించారు.సంక్రాంతి సెలవులు ముగియడంతో ప్రజలంతా సొంతూళ్ల నుంచి తిరుగు పయనమయ్యారు. ఈ నేపథ్యంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేకంగా అదనపు బస్సులను ఏర్పాటు చేసింది ఆర్టీసీ. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా వందలాది ప్రత్యేక బస్సులు నడిపి, ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చింది. ఈ అసాధారణ విజయానికి కారణమైన డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజీ సిబ్బంది, సూపర్వైజర్లు, అధికారులందరినీ ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ ‌ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమల రావు ప్రత్యేకంగా అభినందించారు.కాగా.. సంక్రాంతి తిరుగు ప్రయాణంలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలను ముందుగానే అంచనా వేసిన ఆర్టీసీ అధికారులు.. ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. బస్సు షెడ్యూల్స్‌ను పెంచడం, అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయడం, ఆన్‌లైన్ బుకింగ్‌లను సులభతరం చేయడం చర్యలతో ప్రయాణికులు సురక్షితంగా, సౌకర్యవంతంగా తమ గమ్యస్థానాలకు చేరుకున్నారు.

# గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌పై డిప్యూటీ సీఎం ఆదేశాలివే



**అమరావతి, జనవరి 20:** గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్‌లపై సంబంధిత అధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని గ్రేట్ గ్రీన్ వాల్ 2030 నాటికి రాష్ట్రంలోని 1,034 కి.మీ తీరప్రాంతంలో 5 కిలోమీటర్ల వెడల్పు గ్రీన్ బెల్ట్‌గా ఏర్పడి ప్రధాన పర్యావరణ ప్రాజెక్ట్‌గా రూపాంతరం చెందాలని పవన్ ఆదేశించారు. ఇది తుఫాన్?లు, సముద్ర మట్టం పెరుగుదల, కోత నుంచి రక్షించడానికి 'జీవన పర్యావరణ కవచం'ను ఏర్పరుస్తుందని ఆయన అన్నారు.ఈ నిర్ణయం అమలయితే.. జీవవైవిధ్యం, జీవనోపాధిని పెంచుతుందని ఆకాంక్షించారు. ఆఫ్రికన్ గ్రేట్ గ్రీన్ వాల్ చొరవ నుంచి ప్రేరణ పొందిందని.. మడ అడవులు, సరుగుడు, ఇతర ఉప్పునీటిని తట్టుకునే చెట్ల తోటలపై దృష్టి పెట్టాలని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు బుదితి రాజశేఖర్, కృష్ణ బాబు సహా పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలెప్మెంట్ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పాడి రైతులకు తీపికబురు రూ.288 ప్రీమియంతో రూ.30 వేలు బీమా

**అమరావతి, జనవరి 20:**మన దేశంలో వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువ మంది ఆధారపడేది వ్యవసాయ ఆధారిత రంగాలపైనే. అందులో పాడిపశువుల పెంపకం ఒకటి. ఈ నేపథ్యంలో పాడి రైతుల కోసం ప్రభు త్వాలు అనేక కార్యక్రమాలు అమలు చేస్తుంటాయి. వారికి ఆర్థిక భరోసా అందించేందుకు కృషి చేస్తుంటాయి. అందులో భాగంగా ఏర్పాటు చేసిన పథకమే పశు బీమా పథకం. ఏపీ ప్రభుత్వం పాడి రైతుల కోసం పశు బీమా పథకాన్ని మళ్లీ తీసుకువచ్చింది. బడ్జెట్ విడుదల కావటంతో జిల్లాల్లో పశు బీమా సౌకర్యం కల్పిస్తున్నారు. పశు బీమా పథకం ద్వారా పశు పోషకులకు (పాడి రైతులు) లబ్ధి చేకూరనుంది. బీమా చేసిన పశువులు అనారోగ్య కారణాలతో మరణిస్తే.. ఆ రైతుకు బీమా కింద పరిహారం అందించనున్నారు.ఇందులో రైతులకు ఉన్న మరో ప్రయోజనం ఏమిటంటే.. బీమా ప్రీమియం మొత్తంలో 85 శాతం ప్రభుత్వమే చెల్లిస్తుంది. మిగతా 15 శాతం ప్రీమియం రైతు తన వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. అందులోనూ మేలు జాతి పశువులకు ప్రీమియం ఒక రకంగా.. నాటు జాతులకు తక్కువ ప్రీమియం ఉంది.ఉదాహరణకు మేలు జాతి పశువులు ఉన్న రైతులు. తమ పశువులకు 288 రూపాయల ప్రీమియం చెల్లిస్తే.. 30 వేల రూపాయల వరకూ బీమా పొందవచ్చు. ఇక నాటు జాతి పశువుల విషయానికి వస్తే రూ.144 ప్రీమియం చెల్లిస్తే.. 15 వేల రూపాయల వరకూ బీమా సౌకర్యం కల్పిస్తారు.అలాగే మేకలు, గొర్రెలు, పందులకు అయితే రూ.6000 బీమా కల్పిస్తున్నారు. ఒక కుటుంబం పది పశువుల వరకూ బీమా తీసుకునే అవకాశం ఉంటుంది. ఒకసారి ప్రీమియం చెల్లిస్తే మూడేళ్ల పాటు బీమా వర్తిస్తుందని అధికారులు చెప్తున్నారు. అయితే ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గాలకు చెంది.. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పాడి రైతులే ఇందుకు అర్హులని వెల్లడించారు.

# తదుపరి దర్యాప్తు అవసరముందా: వివేకా హత్య కేసులో సీబీఐని ప్రశ్నించిన సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ, జనవరి 20:** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసువిచారణలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఎవరిని కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించాలని అనుకుంటున్నారో చెబితే ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకుంటామని సీబీఐకి సుప్రీం కోర్టు తెలిపింది. ఇదే అంశంపై విచారణను ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది న్యాయస్థానం. వివేకా హత్య కేసులో తదుపరి దర్యాప్తుపై ట్రయల్ కోర్టు తీర్పును వివేకా కుమార్తె సునీతా రెడ్డి సుప్రీంలో సవాల్ చేశారు. సునీత పిటీషన్?పై జస్టిస్ ఎంఎం.సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారించింది.ముందుగా.. సునీత తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ట్రయల్ కోర్టుకు వెళ్లామని.. అక్కడ తదుపరి దర్యాప్తు అవసరమని పిటిషన్?లో తాము పేర్కొన్న అంశాల్లో ఏ ఒక్కటీ ట్రయల్ కోర్టు పరిగణలోకి తీసుకోలేదన్నారు. అంతేకాకుండా పిటిషన్?లో పేర్కొనని అంశాలను పరిగణలోకి తీసుకుని పరిమితమైన మేరకే పాక్షికంగా దర్యాప్తునకు అనుమతి ఇచ్చారని.. అది న్యాయబద్ధం కాదని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వివేకా కేసును పాక్షికంగా దర్యాప్తునకు అనుమతించడమేంటి.. అని లూథ్రా ధర్మాసనం ముందుకు తీసుకెళ్లారు.ఈ సందర్భంగా.. జస్టిస్ ఎంఎం.సుందరేశ్ జోక్యం చేసుకుని.. వివేకా హత్య కేసులో తదుపరి విచారణ అవసరమని భావిస్తున్నారా? అని సీబీఐని ప్రశ్నించింది. ఏయే అంశాలపై తదుపరి విచారణ అవసరమో స్పష్టంగా చెప్పాలని సీబీఐని కోరింది. ఎవరిని కస్టడీలోకి తీసుకొని విచారించాలని అనుకుంటున్నారో కూడా చెబితే దాన్ని పరిగణలోకి తీసుకుంటామని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ కేసులో ఇంకా ఎవరినైనా విచారించాల్సిన అవసరముందా అనేది ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌ను అడిగి చెప్పగలమని.. దీనికి రెండు వారాల సమయం కావాలని సీబీఐ తరఫున న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ క్రమంలో తదుపరి విచారణను ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది సుప్రీం ధర్మాసనం.

# మహిళా కానిస్టేబుల్‌ను అభినందించిన హోంమంత్రి అనిత



**అమరావతి, జనవరి20:** మహిళా కానిస్టేబుల్ జయశాంతికి ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత అభినందనలు తెలిపారు. కాకినాడలోని కెనాల్ రోడ్డులో గత శనివారం భారీ ట్రాఫిక్ జామ్ అవ్వగా.. దానిని కానిస్టేబుల్ జయశాంతి క్లియర్ చేశారు. ఈ వ్యవహారంపై హోంమంత్రి అనిత స్పందిస్తూ.. ఆమెకు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు.ప్రజలకు మరింత నమ్మకం..జయశాంతి లాంటి పోలీసుల వల్ల ప్రజలకు మరింత నమ్మకం పెరిగిందని మంత్రి అనిత తెలిపారు. జయశాంతి కుటుంబం యోగక్షేమాలను కూడా అడిగి తెలుసుకున్నారు అనిత. ఈ క్రమంలో తాను హోంమంత్రిని కలుస్తానని జయశాంతి చెప్పారు. త్వరలోనే కలుద్దామని హోం మంత్రి చెప్పారు. ఈ సంఘటన మహిళా పోలీసుల సాహసాన్ని, విధి నిర్వహణలో వారి పాత్రను ప్రదర్శించే ఒక మంచి ఉదాహరణగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు.బిడ్డను చంకనెత్తుకుని. కాకినాడలోని కెనాల్ రోడ్డులో శనివారం సాయంత్రం భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొం ది. సామర్లకోట వద్ద ఓ లారీ సాంకేతిక సమస్య కారణంగా రైల్వే గేట్ సమీపంలో రోడ్డు మధ్యలో నిలిచిపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో సుమారు ఐదారు కిలోమీ టర్ల మేర వాహనాలు నిలిచిపో యాయి. ఈ సమయంలో ట్రాఫిక్?ను క్రమబద్ధీకరించడానికి రంగంపేటకు చెందిన మహిళా కానిస్టేబుల్ జయశాంతి విధి నిర్వహణలో లేకపోయినా తన బిడ్డను చంకనెత్తుకుని ట్రాఫిక్?ను క్లియర్ చేశారు

# సీఎస్ నేతృత్వంలో ఆర్టీఐ నూతన కమిషనర్ల ప్రమాణ స్వీకారం



**అమరావతి, జనవరి 20:** ఆంధ్రప్రదేశ్?లో ఆర్టీఐ నూతన కమిషనర్లను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ నేపథ్యంలో వారిచే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మంగళవారం ప్రమాణ స్వీకారం చేయించారు. తొలుత ఆర్టీఐ చీఫ్ కమిషనర్ వజ్జా శ్రీనివాస రావు ప్రమాణం చేశారు. అనంతరం.. పరవాద సింహాచలం నాయుడు, వంటేరు రవిబాబు, గాజుల ఆదెన్న, శరత్ చంద్ర కళ్యాణ చక్రవర్తి వట్టికూటిలు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్వీసెస్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్, ఆర్టీఐ ఉన్నతాధికారులు, నూతన కమిషనర్ల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర సమాచార హక్కు(ఆర్టీఐ) కమిషన్‌కు ఏపీ ప్రభుత్వం కొత్త సారథులను నియమిస్తూ.. ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రధాన సమాచార కమిషనర్‌గా ప్రముఖ న్యాయవాది వజ్జా శ్రీనివాసరావును ఎంపిక చేసింది. అలాగే మరో నలుగురు వి.శరత్ చంద్ర కల్యాణ్ చక్రవర్తి, గాజుల ఆదెన్న(అనంతపురం), ఒంటేరు రవిబాబు(కడప), పరవాడ సింహాచలం నాయుడు (విశాఖపట్నం) సమాచార కమిషనర్లుగా నియమిస్తున్నట్టు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. నూతనంగా నియమితులైన వారంతా న్యాయవాదులే. వీరంతా.. మూడేళ్లు లేదా వారికి 65 ఏళ్లు వచ్చే వరకు(ఏది ముందైతే అది) ఈ పదవిలో కొనసాగనున్నారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన మంత్రులతో కూడిన సెలెక్షన్ కమిటీ చేసిన సిఫార్సులకు గవర్నర్ ఆమోదం తెలిపింది. దీంతో ఈ నియామకాలను ఖరారు చేస్తూ.. ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ఈ కమిషన్?లో ఇప్పటికే ముగ్గురు సభ్యులు ఉండగా.. తాజా నియామకంతో కమిషన్?లో సభ్యుల సంఖ్య పెరిగింది. ఈ నియామకాలతో సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తుల పరిష్కారం వేగవంతం అవుతుందని.. ప్రభుత్వ కార్యకలా పాల్లో పారదర్శకత మెరుగవుతుందని సర్వత్రా ఆశాభావం వ్యక్తమవుతోంది.

# జగన్ సర్కార్ హయాంలో చంద్రబాబుపై నమోదైన కేసులు క్లోజ్ హైకోర్టు కీలక ఆదేశాలు



**అమరావతి, జనవరి 20:**జగన్ సర్కార్ హయాంలో చంద్రబాబుపై నమోదైన స్కిల్ డెవలప్‌మెంట్, ఫైబర్ నెట్ కేసుల్ని ఏసీబీ కోర్టులో కొట్టేసిన సం గతి తెలిసిందే. ఆ కేసులు ఎందుకు మూసేస్తున్నారో తెలియ జేయాలంటూ ప్రభుత్వాన్ని ఏపీ హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులు కొట్టివేసే సమయంలో అభ్యంతరాలను కింది కోర్టు పరిగ ణనలోకి తీసుకోలేదంటూ ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. వీటిని విచారణకు స్వీకరించిన హైకోర్టు.. కేసులు ఎందుకు మూసివేసారో, ఏ ఆధారాలపై ఉపసంహరణకు వెళ్లారో స్పష్టమైన వివరణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ కేసుల ఉపసంహరణ విషయంలో పూర్తి వివరాలు సమర్పి ంచాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణ ఫిబ్రవరి 3కు వాయిదా వేసింది.చంద్రబాబుపై నమోదైన కేసుల్ని ఉపసంహరిస్తూ ఏసీబీ కోర్టులో సీఐడీ ఫైనల్ రిపోర్ట్ దాఖలు చేసింది. ఈ మేరకు ఆ ఫైనల్ రిపోర్ట్, కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు తమకు ఇవ్వాలని రిటైర్డ్ రైల్వే ఉద్యోగి కొండలరావు ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. అలాగే కేసులు ఉపసంహరణ విషయంలో థర్డ్ పార్టీ కాబట్టి తాము ఇవ్వలేమని ఏసీబీ కోర్టు తెలిపింది. అయితే చంద్రబాబు కేసుల ఉపసం హరణ విషయంలో ఏసీబీ కోర్టు కోర్టు ఉత్తర్వులపై కొండలరావు హైకోర్టును ఆశ్రయించారు. చంద్రబాబుపై నమోదైన కేసుల్ని విచారణ చేయడానికి ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టు ఉందని.. కానీ ఏసీబీ కోర్టు హడావిడిగా కేసును మూసి వేసిందని పిటిషనర్ తరఫు లాయర్ వాదనలు వినిపించారు. సుప్రీం కోర్టు తీర్పుల ప్రకారం.. ప్రజా ప్రతినిధులపై కేసులపై విజయవాడలో ఉన్న ప్రత్యేక కోర్టు మాత్రమే ఉత్తర్వులు ఇవ్వాల న్నారు.'అయితే ఏసీబీ కోర్టు తమ పరిధి కాకపోయినా హడావుడిగా చంద్రబా బుపై కేసుల్ని ఉపసంహరిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. రిపోర్టు పెట్టిన వెంటనే మెజిస్ట్రేట్ దగ్గర సీఆర్పీసీ-164 వాంగ్మూలం ఇచ్చినప్పటికీ అవి పరిగణలోకి తీసుకోకుండా ఏసీబీ న్యాయ మూర్తి కేసును మూసివేశారు. ఏపీ సీఐడీ హడావుడిగా ఫైల్ చేసిన ఫైనల్ రిపోర్ట్‌ను ఏసీబీ కోర్టు అంగీకరించింది. గంటల వ్యవధిలోనే కేసులు మూసివేయడం చట్ట విరుద్ధం. అధికార ంలోకి రాగానే కేసులు మూసివేయడం సరికాదు' అంటూ వాదనలు వినిపించారు. అనంతరం ఏపీ హైకోర్టు కేసుల వివరా లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఏ సందర్భంలో కేసులు మూసివేసామో పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించింది.

# ఏపీలో రైతులకు పండగే ఏకంగా రూ.23వేలు



**అమరావతి:**ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతి పండుగ తర్వాత మిరపకాయల ధర లు ఘాటెక్కాయి. గుంటూరు మిర్చియార్డులో 341, దేవనూ రు డీలక్స్ రకాలకుధర పెరిగింది. మిరపకాయల ధరలు పెరగ డానికి ప్రధాన కారణం సంక్రాంతి తర్వాత మార్కెట్?లో గిరాకీ పెరగడమే. ముఖ్యంగా కారం ఎక్కువగా ఉండే మిరపకాయలకు రైతులు మంచి ధరలు ఆశిస్తున్నారు. గత రెండు వారాలుగా మిరపపొడి తయారీకి ఉపయోగించే రకాలకు మార్కెట్?లో మంచి డిమాండ్ ఏర్పడింది. దీనితో దేవనూరు డీలక్స్ రకం ధర క్వింటాకు రూ.4వేలకు పైగా పెరిగింది. 341 రకం మిర్చి కూడా దేవనూరు డీలక్స్‌తో పోటీ పడుతూ ధరలు పెంచుకుం టోంది. 334, నంబరు-5, సూపర్?-10, 335 బ్యాడిగి వంటి ఇతర రకాల మిరపకాయలకు కూడా మంచి ధరలు లభిస్తున్నా యి. ఈ ధరల పెరుగుదల మిరప రైతులకు కొంత ఊరటనిస్తోం ది.వంటల్లో వాడే మిరపకాయల ధరలు గణనీయంగా పెరుగుతు న్నాయి. ముఖ్యంగా 341, 355, దేవనూర్? డీలక్స్? వంటి రకాలకు డిమాండ్ పెరగడంతో పాటు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో దిగుబడులు తగ్గడం దీనికి ప్రధాన కారణం. కారం మిల్లులు, పచ్చళ్ల తయారీలో ఈ రకాలకు మంచి ఆదరణ ఉంది. గత నెల రోజులుగా గుంటూరు కోసం ఉపయోగించే మిరపకాయల సరఫరా బాగా తగ్గిపోయింది. దీనితో దేవనూర్ డీలక్స్ మిరపకాయల ధరలు ఆకాశాన్నం టుతున్నాయి. జనవరి 6న క్వింటా రూ.20,500 పలికిన ఈ మిరపకాయల ధర, క్రమంగా పెరుగుతూ రూ.23వేలకు చేరింది. ఈ ధరల పెరుగుదల వినియోగదారులపై భారం మోపుతోంది. సాధారణంగా వంటల్లో రోజువారీగా వాడే మిరపకాయల రకాలకు మార్కెట్లో ఎప్పుడూ డిమాండ్ ఉంటుంది. అయితే, ఈసారి దిగుబడులు తగ్గడంతో పాటు, కొన్ని ప్రత్యేక రకాలకు డిమాండ్ పెరగడంతో ధరలు కూడా పెరిగాయి.

# గంభీర్ తప్పిదం వల్లే ఘోర ఓటమి

● వెటరన్ బ్యాటర్ అజింక్యా రహానే



టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అనాలోచిత నిర్ణయాల కారణంగానే న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయం ఎదురైందని వెటరన్ బ్యాటర్ అజింక్యా రహానే అన్నాడు. జట్టులో తరుచూ మార్పులు చేయడం టీమిండియా ఓటమిని శాసించిందని అభిప్రాయపడ్డాడు. న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌ను 2-1తో టీమిండియా కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ గెలిచిన టీమిండియా.. తర్వాతి రెండు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది. 38 ఏళ్ల తర్వాత భారత గడ్డపై న్యూజిలాండ్ తొలి వన్డే సిరీస్ గెలిచింది. ఈ పరాజయం నేపథ్యంలో టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు మేనేజ్‌మెంట్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా ఈ పరాజయంపై మాట్లాడిన రహానే.. టీమిండియా ఓటములపై బరాబర్ ప్రశ్నలు వస్తాయని తెలిపాడు. 'జట్టు ప్రదర్శనపై కచ్చితంగా కఠినమైన ప్రశ్నలు ఎదురవుతాయి. భారత్ గత 9 వన్డేల్లో ఐదు ఓడిపోయింది. అందుకు కారణం.. జట్టులో అతిగా మార్పులు చేయడం. అందుకే మేనేజ్‌మెంట్ నుంచి ఆటగాళ్లకు తమ స్థానాలపై భరోసా కావాలని చెబుతున్నా. ప్రపంచకప్ వంటి మెగా టోర్నీలకు సిద్ధమవుతున్నప్పుడు మేనేజ్‌మెంట్ నుంచి ఆటగాళ్లకు భద్రతతో పాటు స్పష్టత అవసరం. ఒక నిర్దిష్ట ఫార్మాట్‌లో కొందరు ఆటగాళ్లను ఆడించాలనుకున్నప్పుడు.. ఆ విషయంలో వారికి స్పష్టత ఉండాలి. ఓటములు ఎదురైనప్పుడు ప్రశ్నలు వస్తాయి. అది చాలా సహజం. ఎందుకంటే అభిమానులు భారత క్రికెట్‌తో అంతగా ముడిపడి ఉంటారు. భారత బాగా ఆడాలని, మ్యాచ్ గెలవాలని, సిరీస్ గెలవాలని కోరుకుంటారు.

# జడేజా వన్డేల్లో రిటైర్మెంట్ తీసుకుంటున్నాడా?


భారత్ క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ ఆల్‌రౌండర్లలో ఒకరిగా ఉన్న రవీంద్ర జడేజా కెరీర్ ఇప్పుడు ఒక కీలక మలుపులో ఉన్నట్టు కనిపిస్తోంది. గత దశాబ్దం కాలంగా మూడు ఫార్మాట్‌లలో టీమ్ ఇండియాకు వెన్నెముకగా నిలిచిన ఈ సౌరాష్ట్రస్టార్ తాజాగా తన రిటైర్మెంట్‌పై చేసిన వ్యాఖ్య సంచలనంగా మారుతున్నాయి. ఇటివల న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో జడేజా ప్రదర్శఆశించిన స్థాయిలో లేదు. ఆల్‌రౌండర్‌గా జట్టులో తన ప్రాధాన్యతను నిరూపించుకోవాల్సిన చోట ఆయన విఫలమయ్యాడు. మూడు మ్యాచ్‌ల్లో కలిపి కనీసం ఒక్క వికెట్ కూడా తీయలేకపోవడం, అలాగే బ్యాటింగ్‌లో మూడు ఇన్నింగ్స్‌లు ఆడి కనీసం 30 పరుగులు కూడా చేయలేకపోవడం అభిమానులను, విశ్లేషకులను విస్మయానికి గురి చేసింది. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఒక వీడియో విపరీతంగా వైరల్ అవుతుంది. అందులో రవీంద్ర జడేజా, వికెట్ కీపర్ బ్యాట్ రిషబ్ పంత్ ఒక కార్యక్రమంలో పాల్గొని సరదాగా ముచ్చటించారు. ఆ సమయంలో వారిద్దరినీ మీరు ఎప్పుడైనా సినిమాల్లో నటించాలని అనుకున్నారా అని ప్రశ్నించగా పంత్ సమాధానమిస్తూ.... నేను ఇంకా దాని గురించి ఆలోచించలేదు. నన్ను క్రికెట్ ఆడనివ్వండి, జడేజా భాయ్ గురించి నాకు తెలియదు. అని సరదాగా వ్యాఖ్యానించారు. దీనికి జడేజా స్పందిస్తూ నవ్వుతూనే ఒక బాంబు పేల్చారు. అంటే నా సమయం అయిపోయిందని పరోక్షంగా చెబుతున్నాడు అని జడేజా వ్యాఖ్యానించారు. పైకి ఇది నవ్వుతూ అన్న మాట అయినప్పటికీ అంతర్జాతీయ క్రికెట్‌లో తన ప్రస్థానం ముగింపు దశకు చేరుకుదని సంకేతాన్ని ఆయన ఇచ్చారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే 2024 టీ 20 ప్రపంచ కప్ తర్వాత జడేజా టీ 20 ఇంటర్నేషనల ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అతను ప్రస్తుతం ఆయన కేవలం టెస్టు, వన్డే క్రికెట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. జడేజా తర్వాత వాషింగ్టన్ సుందర్ లేదా అక్షర్ పటేల్‌లలో ఒకరు వన్డేలలో అతని స్థానంలో రావచ్చు. అయితే, ఇద్దరు ఆటగాళ్లు చాలా కాలంగా భారతదేశం కోసం వన్డే క్రికెట్ ఆడుతున్నారు. అక్షర్ ఇప్పటివరకు 71 వన్డేలు, వాషింగ్టన్ 29 వన్డే మ్యాచ్‌లు ఆడారు.



# ఒకే రోజు రెండు భారత్ వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్‌లు..!





టోర్నీ ఏదైనా సరే భారత్, పాకిస్తాన్ జట్లు తలపడుతున్నాయంటే వచ్చే కిక్కే వేరు. ఇరు దేశాల అభిమానులే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెట్ ఫ్యాన్స్ సైతం భారత్ వర్సెస్ పాక్ మ్యాచ్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు అన్న సంగతిని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇక ఇప్పుడు అందరి దృష్టి ఫిబ్రవరి 15 పైనే ఉంది. ఎందుకంటే ఆ రోజు టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్, పాకిస్తాన్ జట్లు తలపడనున్నాయి. అయితే.. అదే రోజు మరో భారత్ వర్సెస్ పాక్ మ్యాచ్ కూడా జరగనుంది. తొలి మ్యాచ్ లో పురుషుల జట్లు తలపడనుండగా రెండో మ్యాచ్ మహిళల ఆసియా కప్ రైజింగ్ స్టార్స్‌లో భాగంగా జరగనుంది. మహిళల ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ షెడ్యూల్‌ను ఆసియా క్రికెట్ కౌన్సిల్ విడుదల చేసింది.



# జడేజా కోహ్లీని చూసి నేర్చుకోవాలి: అశ్విన్

పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాకు మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కీలక సలహా ఇచ్చాడు. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తరహాలో జడేజా తన ఆటను మెరుగుపర్చుకోవాలని సూచించాడు. ఆటలో కొత్త ప్రయోగాలు చేయాలని జడేజాకు తాను ఎప్పుడూ చెబుతూ ఉంటానని, కానీ అతను తన బౌలింగ్ శైలిని మార్చుకోడని చెప్పాడు. కొన్నేళ్లుగా బ్యాటింగ్, బౌలింగ్‌లో నిలకడగా రాణిస్తుండటంతోనే జడేజా ఇలా మొండిగా తయారయ్యాడని తెలిపాడు. న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో జడేజా దారుణంగా విఫలమయ్యాడు. బ్యాటింగ్‌లో తీవ్రంగా నిరాశపర్చిన జడేజా బౌలింగ్‌లో ఒకే ఒక్క వికెట్ తీసాడు. ధారళంగా పరుగులిచ్చుకున్నాడు. అతని వైఫల్యం టీమిండియా విజయవకాశాలను ప్రభావితం చేసింది. ఈ సిరీస్‌లో 2 1తో భారత్ ఘోర పరాజయం చవిచూసింది. ఈ క్రమంలోనే తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా జడేజా గురించి మాట్లాడిన అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'జడేజాకు తాను నమ్మే కొన్ని బలాలు ఉన్నాయి. అతను తన బలాలకు మించి ఏమి చేయడు. కాస్త నెమ్మదిగా.. భిన్నంగా బౌలింగ్ చేయాలని సూచించినా పట్టించుకోడు. ఎందుకంటే జడేజా తన బలాలను నమ్ముకొనే బౌలింగ్ చేస్తాడు. అతని బలాలే కొన్నిసార్లు బలహీనతలుగా మారుతున్నా యి. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ మూడు విభాగాల్లో అతనికి ఉన్న నైపుణ్యం అసాధారణం. కానీ కొత్త ప్రయోగాలు చేయడు. నెట్స్‌లో క్యారమ్ బాల్స్ వేస్తాడు, కానీ మ్యాచ్‌లో మాత్రం ప్రయత్నించడు. లెజెండ్ అయిన జడేజాకు కోల్పోయేదేమీ లేదు. కొంచెం ఫంకీగా ఆడితే చూడాలని ఉంది. అతను నిరూపించుకోవాల్సింది కూడా ఏం లేదు. ఎప్పటికీ జడేజా దిగ్గజమే. విరాట్ కోహ్లీలా జడేజా కూడా తన ఆటను మెరుగుపర్చుకోవాలి. కోహ్లీ ప్రస్తుతం ఎలాంటి చింత లేకుండా ఆడుతున్నాడు. ఈ ప్రపంచానికి తానే రాజును అన్నట్లు ఆటను ఆస్వాదిస్తున్నాడు. అందుకే అతను ఇంత బాగా రాణిస్తున్నాడు. జడేజాకు ఇది సవాల్‌తో కూడిన సమయం. అక్షర్ పటేల్ అతని స్థానాన్ని భర్తీ చేసేందుకు సిద్దంగా ఉన్నాడు. జడేజా వన్డేల్లో ఎన్నో గొప్ప ప్రదర్శనలు చేశాడు. కానీ ఇప్పుడు చర్చంతా అతని బ్యాటింగ్ చుట్టూనే తిరుగుతోంది. స్పిన్నర్లపై తక్కువ స్ట్రైక్ రేట్ గురించి మాట్లాడుతున్నారు. అయితే ఇప్పుడే ఎవరి భవిష్యత్తుపై తీర్పు ఇవ్వడం తొందరపాటు అవుతుంది.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.



# స్టేడియంలో చెలరేగిన మంటలు.. ప్రాణభయంతో పరుగులు తీసిన జనం!

ఆస్ట్రేలియాలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న బిగ్ బాష్ లీగ్ మ్యాచ్‌లో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. మంగళవారం (జనవరి 20) పెర్త్ వేదికగా పెర్త్ స్కార్చర్స్, సిడ్నీ సిక్సర్స్ మధ్య క్వాలిఫైయర్ మ్యాచ్ జరుగుతుండగా, స్టేడియంలోని ఒక భాగంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పెర్త్ ఆప్టస్ స్టేడియం భవనానికి బయటి వైపు ఉన్న ఒక గది నుంచి నల్లటి పొగ భారీగా ఆకాశంలోకి వ్యాపించడంతో స్టేడియంలో ఉన్న వారంతా భయాందోళనకు గురయ్యారు. మ్యాచ్ జరుగుతున్న సమయంలోనే ఈ ఘటన జరగడం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో పెర్త్ స్కార్చర్స్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో స్టేడియం భవనం నుంచి పొగ రావడం టీవీ స్క్రీన్లపై స్పష్టంగా కనిపించింది. వెంటనే అప్రమత్తమైన స్టేడియం సెక్యూరిటీ సిబ్బంది, అగ్నిమాపక దళం అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు.

అదృష్టవశాత్తూ ఈ ప్రమాదం స్టేడియం బయటి గదిలో జరగడంతో ప్రాణనష్టం తప్పింది. ఆటగాళ్లకు లేదా ప్రేక్షకులకు ఎటువంటి హాని కలగలేదు. కాసేపు గందరగోళం నెలకొన్నప్పటికీ, మంటలు అదుపులోకి రావడంతో మ్యాచ్‌ను యథావిధిగా కొనసాగించారు.

# తిలక్ వర్మ ప్లేస్‌లో ఆడేది ఎవరు?

● నేటినుండి విండీస్ తో భారత్ తొలి టీ20 మ్యాచ్ ● జట్టులో కొన్ని కీలక మార్పులకు అవకాశం ● జట్టులోకి రానున్న శ్రేయస్ అయ్యర్



వన్డే సిరీస్‌ను కోల్పోయిన కసిలో ఉన్న టీమిండియా, ఇప్పుడు పొట్టి ఫార్మాట్‌లో కివీస్‌ను దెబ్బకొట్టేందుకు సిద్ధమైంది. నాగ్‌పూర్‌లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ స్టేడియం వేదికగా బుధవారం (జనవరి 21) రాత్రి 7 గంటలకు తొలి టీ20 మ్యాచ్ ప్రారంభం కానుంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టులో కొన్ని కీలక మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది. టీమిండియా యువ బ్యాటర్ తిలక్ వర్మ గాయం కారణంగా ఈ సిరీస్‌లోని మొదటి మూడు మ్యాచ్‌లకు దూరం కావడం భారత జట్టుకు పెద్ద ఎదురుదెబ్బ. అతనికి ఆపరేషన్ జరగడంతో, అతని స్థానంలో వెటరన్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌ను జట్టులోకి తీసుకున్నారు. అయితే, టీ20 వరల్డ్ కప్ 2026 జట్టులో ఉన్న ఇషాన్ కిషన్ కూడా రేసులో ఉన్నాడు. సుదీర్ఘ కాలం తర్వాత జట్టులోకి వచ్చిన ఇషాన్ కిషన్‌ను మిడిల్ ఆర్డర్‌లో ఆడిస్తారా లేక శ్రేయస్ అయ్యర్‌కు అవకాశం ఇస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. అయ్యర్ ప్రస్తుతం వరల్డ్ కప్ జట్టులో లేనందున, బ్యాకప్ ప్లేయర్‌గా అతన్ని పరీక్షించే అవకాశం ఉంది. ఓపెనింగ్‌లో అభిషేక్ శర్మతో కలిసి సంజూ శాంసన్ వచ్చే అవకాశం ఉంది. వికెట్ కీపర్ బాధ్యతలతో పాటు ఓపెనర్‌గా సంజూ తన మార్క్ చూపించాల్సి ఉంది. వన్డేల్లో వైఫల్యాలు చవిచూసిన సూర్యకుమార్ యాదవ్, తనకు ఇష్టమైన టీ20 ఫార్మాట్‌లో మళ్ళీ ఫామ్ అందుకోవాలని చూస్తున్నాడు. ఆల్ రౌండర్ల విభాగంలో హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, శివం దూబేలు జట్టుకు బలాన్ని ఇస్తున్నారు. ఇక ఫినిషర్ పాత్రలో రింకూ సింగ్ మరోసారి తన పవర్ చూపించడానికి సిద్ధమయ్యాడు. బౌలింగ్ విషయానికి వస్తే.. జస్ప్రీత్ బుమ్రా నాయకత్వంలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణాలు పేస్ బాధ్యతలు మోయనున్నారు. నాగ్‌పూర్ పిచ్ సాధారణంగా స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుంది కాబట్టి, వరుణ్ చక్రవర్తి ప్రధాన స్పిన్నర్‌గా బరిలోకి దిగడం ఖాయం. మరో స్పిన్ ఆప్షన్‌గా రవి బిష్ణోయ్ లేదా కుల్దీప్ యాదవ్‌లలో ఒకరిని ఎంచుకోవాల్సి ఉంటుంది. వన్డే సిరీస్ కోల్పోయిన భారత్, ఈ టీ20 సిరీస్‌ను విజయంతో ప్రారంభించి వరల్డ్ కప్ ముందర ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలని భావిస్తోంది.

# వరల్డ్ కప్‌లో అగ్రస్థానంలో టీమిండియా

ఐసీసీ అండర్-19 ప్రపంచకప్ 2026లో భారత యువ జట్టు విజయ యాత్ర కొనసాగిస్తోంది. శనివారం బంగ్లాదేశ్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఆయుష్ కెప్టెన్సీలోని టీమిండియా 18 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. ఈ విజయంతో భారత్ అధికారికంగా సూపర్-6 దశకు చేరుకుంది. సూపర్-6కు అర్హత సాధించిన మొదటి జట్టుగా భారత్ నిలిచింది. అంతకుముందు జరిగిన తొలి మ్యాచ్‌లో అమెరికాను 6 వికెట్ల తేడాతో చిత్తు చేసిన భారత్, ఇప్పుడు వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసి గ్రూప్-బిలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఈ మెగా టోర్నీలో మొత్తం 16 జట్లు తలపడుతున్నాయి. వీటిని నాలుగు గ్రూపులుగా విభజించగా, ప్రతి గ్రూపు నుంచి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన జట్లు సూపర్-6కు వెళ్తాయి. ప్రస్తుతం భారత్ ఉన్న గ్రూప్-బిలో న్యూజిలాండ్ రెండో స్థానంలో ఉండగా, అమెరికా మూడో స్థానంలో ఉంది. బంగ్లాదేశ్ తన మొదటి మ్యాచ్‌లో ఓడిపోయి చివరి స్థానంలో ఉంది. భారత్ ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఆల్ రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకోవడం విశేషం. మిగిలిన గ్రూపుల విషయానికి వస్తే.. గ్రూప్-ఏలో శ్రీలంక, గ్రూప్-సిలో ఇంగ్లండ్, గ్రూప్-డిలో ఆఫ్ఘనిస్తాన్ తమ ఆధిపత్యాన్ని చాటుతున్నాయి. ఆశ్చర్యకరంగా గ్రూప్-డిలో బలమైన దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ జట్ల కంటే ఆఫ్ఘనిస్తాన్ ముందంజలో ఉంది. పాకిస్తాన్ గ్రూప్-సిలో ఇంగ్లండ్ తర్వాత రెండో స్థానంలో కొనసాగుతోంది. భారత జట్టు తదుపరి మ్యాచ్‌లలో ఇదే ఫామ్ కొనసాగిస్తే, ఆరోసారి టైటిల్ గెలవడం కష్టమేమీ కాదని విశ్లేషకులు భావిస్తున్నారు.



# బాబీ దర్శకత్వంలో చిరు తదుపరి సినిమా

ఓవైపు థియేటర్లలో 'మన శంకర వరప్రసాద్‌గారు' చిత్ర సందడి కొనసాగుతుండగా.. మరోవైపు చిరంజీవి తదుపరి చిత్ర పనులు చకచకా సాగిపోతున్నాయి. బాబీ దర్శకత్వంలో ముస్తాబు కానున్న ఈ సినిమా వచ్చే నెలలో లాంఛనంగా మొదలు కానుంది. మార్చి నుంచి చిరు రంగంలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. కాగా, ఇప్పుడీ చిత్ర కథాంశానికి సంబంధించి మరో ఆసక్తికర విషయం బయటకొచ్చింది. ఇది కూతురి సెంటిమెంట్‌తో ముడిపడిన యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని సమాచారం. దీంట్లో మలయాళ అగ్రహీరో మోహన్‌లాల్ ప్రత్యేక పాత్రలో అలరిస్తారని.. ఈ కథలో తన పాత్ర చాలా కీలకంగా ఉంటుందని తెలిసింది. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాల్ని త్వరలో వెల్లడించనున్నారు.



# విజయ్ సేతుపతితో మణిరత్నం సినిమా

## • హీరోయిన్‌గా సాయిపల్లవి ఖరారు

తనదైన నటనతో ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న తమిళ నటుడు విజయ్ సేతుపతి వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన సూపర్ స్టార్ రజనీకాంత్ తో జైలర్ 2 తో పాటు టాలీవుడ్ దర్శకుడు పూరి జగన్నాథ్ డైరెక్షన్ లో స్లమ్ డాగ్ అనే సినిమా అలాగే మరికొన్ని చిత్రాల్లో నటిస్తున్నారు. ఇదిలా ఉండగా విజయ్ సేతుపతి నెక్ట్స్ సినిమాపై కోలీవుడ్ లో ఒక ఆసక్తికర చర్చ జరుగుతుంది. తాజా సమాచారం ప్రకారం, విజయ్ సేతుపతి ప్రముఖ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో ఓ సినిమాలో నటించనున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ కథను మణిరత్నం తొలుత సిలంబరాసన్ టీఆర్ శింబు కోసం రాసుకున్నారట. అయితే కొన్ని కారణాల వల్ల శింబు ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం లేదట. దీంతో అదే కథకు విజయ్ సేతుపతిని హీరోగా ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో విజయ్ సేతుపతికి జోడీగా సాయి పల్లవి నటించనున్నారు. సహజమైన నటనకు పేరు తెచ్చుకున్న సాయి పల్లవి, సుప్రసిద్ధ దర్శకులు మణిరత్నం డైరెక్షన్, విజయ్ సేతుపతి లాంటి పవర్‌ఫుల్ నటుడు కలిసి చేసే ఈ సినిమాపై అంచనాలు ఓ రేంజ్ లో ఉంటాయనడంలో సందేహం లేదు. ప్రస్తుతం చేస్తున్న సినిమాల తర్వాత విజయ్ సేతుపతి కెరీర్‌లో ఈ మణిరత్నం సినిమాను సెట్స్ పైకి తీసుకువెళ్లాలా ఎ÷-లాన్ చేస్తున్నారట. ఈ చిత్రం సేతుపతి కెరీర్ లో ఓ ప్రత్యేకమైన మైలురాయిగా నిలిచే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# శర్వానంద్‌కు కలసి వచ్చిన బాలయ్య సెంటిమెంట్

టాలీవుడ్‌లో కొన్ని చిత్రాలకు సంబంధించిన విశేషాలు భలే ఆసక్తికరంగా మారుతుంటాయి. అలాంటి సంఘటన ఒకటి హీరో శర్వానంద్ నటించిన నారి నారి నడుమ మురారి సినిమాకు జరిగింది. శర్వా హీరోగా రామ్ అబ్బరాజు డైరెక్షన్ లో అనిల్ సుంకర నిర్మించిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా రిలీజ్ అయి సూపర్ హిట్ గా నిలిచింది. ఫెస్టివల్ సీజన్‌లో వచ్చిన చిత్రాల్లో చిన్న సినిమాగా వచ్చి ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందుతూ బాక్సాఫీస్ వద్ద బి÷-గగెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా మారింది. ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయం ఇప్పుడు సినీ వర్గాల్లో, సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. దాదాపు 36 ఏళ్ల క్రితం నందమూరి బాలకృష్ణ హీరోగా, ఏ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో 'నారి నారి నడుమ మురారి' అనే సినిమా విడుదలై అప్పట్లో సూపర్ హిట్‌గా నిలిచింది. అందుకే అదే టైటిల్‌ను శర్వానంద్ సినిమా కోసం ఫిక్స్ చేయగానే, అది బాలకృష్ణ సినిమా టైటిల్ కదా అని ఆయన అనుమతి తీసుకోవాలని శర్వానంద్ స్వయంగా బాలకృష్ణకు ఫోన్ చేసి విషయం వివరించగా, ఈ విషయం నాకెందుకు చెప్తున్నావు, నిరభ్యంతరంగా టైటిల్ పెట్టుకో అంటూ బాలయ్య గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. అంతేకాదు, టైటిల్ పెట్టుకోమని చెప్పడమే కాకుండా సినిమా షూటింగ్‌కు, టైటిల్ రివీల్ కు ముహూర్తం కూడా బాలకృష్ణ ఫిక్స్ చేశారట. ఇక భారీ సినిమాల మధ్య పోటీగా రిలీజ్ అయినా నారి నారి నడుమ మురారి శర్వా కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్ గా నిలిచి ఇటు నిర్మాతలకు అటు డిస్ట్రిబ్యూటర్స్ కు భారీ లాభాలు తెచ్చిపెడుతోంది. ఈ



విషయాన్నీ బాలయ్యకు చెప్పేందుకు శర్వానంద్ మరోసారి కాల్ చేయగా 'నా పేరు కాపాడావు? సినిమా సూపర్ హిట్ అయిందని తెలిసింది. ఇలానే రాబోయే రోజుల్లో మరిన్ని మంచి సినిమాలు చేయాలి' అంటూ శర్వానంద్‌ను దీవించారట బాలయ్య. ఆ సంతోషాన్ని తన ఫ్రెండ్స్ తో షేర్ చేసుకుంటూ ఇక నుంచి నా సినిమాలన్నింటికీ బాలయ్యతోనే ముహూర్తం పెట్టించుకుంటాను అని అన్నారట. మొత్తానికి, బాలయ్య టైటిల్ తో ఆయన పెట్టిన ముహూర్తంతో శర్వానంద్‌కు భారీ హిట్ అందుకున్నాడు.

# ఆలోచింప చేసే అద్భుత సినిమా దండోరా




## • సినిమాను చూసి మెచ్చుకున్న ఎన్టీఆర్

తెలుగులో ఇటీవలే ప్రేక్షకుల ముందుకు ప్రశంసలు అందుకున్న 'దండోరా' సినిమాపై అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ ప్రశంసల వర్షం కురిపించాడు . ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. 'ఇప్పుడే దండోరా సినిమా చూశాను. ఇది ఎంతో లోతైన, శక్తివంతమైన మరియు ఆలోచింపజేసే చిత్రం. శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, బిందు మాధవిలు తమ నటనతో సినిమా ఆద్యంతం అద్భుతంగా రాణించారు. ఇంతటి బలమైన రచనతో, మన మూలాలకు దగ్గరగా ఉండే కథను ఎంతో చక్కగా తెరకెక్కించిన దర్శకుడు మురళీ కాంత్ గారికి నా హ్యాట్సాఫ్. ఇలాంటి గొప్ప ప్రయత్నాన్ని ప్రోత్సహించి, నిర్మించిన రవీంద్ర బెనర్జీ గారికి అభినందనలు. ఈ గొప్ప చిత్రంలో భాగమైన నటీనటులకు, సాంకేతిక నిపుణులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు.' అంటూ జూనియర్ ఎన్టీఆర్ రాసుకోచ్చాడు. అయితే ఎన్టీఆర్ లాంటి గ్లోబల్ స్టార్ నుంచి ప్రశంసలు అందడంతో చిత్ర యూనిట్ అమితానందంలో మునిగిపోయింది. 'ఎన్టీఆర్ అన్న నా పేరు పలికారు, ఇది నాకు చాలు' అంటూ దర్శకుడు మురళీ కాంత్ భావోద్వేగానికి లోనవ్వగా, నిర్మాత ఇది



తమకు అసలైన విజయం అని సంతోషం వ్యక్తం చేశారు. గతేడాది డిసెంబర్ 25న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. ఎన్టీఆర్ ప్రశంసలతో ఈ సినిమాకు ఒక్కసారిగా విపరీతమైన క్రేజ్ పెరగడమే కాకుండా, ప్రస్తుతం ఇండియాలో అమెజాన్ ప్రైమ్ టాప్-2లో ట్రెండింగ్‌లో నిలుస్తూ రికార్డు సృష్టిస్తోంది.

# దృశ్యం-3 కోసం వెంకటేశ్ బిజీ

కథానాయకుడు వెంకటేశ్ ప్రస్తుతం చిరంజీవితో కలిసి 'మన శంకరవర ప్రసాద్‌గారు' చిత్రంతో థియేటర్లలో నవ్వులు పంచుతున్న సంగతి తెలిసిందే. ఇక ఆయన సోలో హీరోగా చేస్తున్న సినిమా 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం.47' శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోంది. త్రివిక్రమ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఈ వేసవిలోనే థియేటర్లలో సందడి చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. కానీ, దీని తర్వాత వెంకీ చేయనున్న సినిమా ఏదన్నది ఇంకా వెల్లడించలేదు. అయితే ఇప్పుడీ అంశంపై నిర్మాత సురేశ్‌బాబు నుంచి స్పష్టత వచ్చింది. త్రివిక్రమ్ సినిమా పూర్తయిన వెంటనే వెంకటేశ్ 'దృశ్యం 3' కోసం రంగంలోకి దిగనున్నట్లు వెల్లడించారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈ సినిమాని హిందీ 'దృశ్యం 3'తో పాటుగా అక్టోబరులో విడుదల చేసే అవకాశముందన్నారు.

ఇక ఇప్పటికే 'దృశ్యం 3' మలయాళ వెర్షన్ చిత్రీకరణ పూర్తి చేసుకోగా. అది ఏప్రిల్‌లో విడుదల కానుంది.

